రిపోర్టర్లు కావలెను
పత్రికా రంగంలోకి అడుగుపెట్టి 12 వసంతాల పూర్తి చేసుకుని ప్రింటింగ్ కాబోతున్న మన శ్రీ చక్ర పేపర్ నందు కడప, చిత్తూరు, అనంతపురం, కర్నూలు జిల్లా నందు జిల్లా బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్లు డివిజనల్ రిపోర్టర్లు మండల రిపోర్టర్లు కావలెను.
స్టేట్ బ్యూరో : 9963361675

https://www.sreechakranews.com
# శ్రీచక్ర
SREECHAKRA TELUGU DAILY

రిపోర్టర్లు కావలెను
రాష్ట్రవ్యాప్తంగా ప్రింటింగ్ రంగంలోకి అడుగుపెట్టిన మన శ్రీ చక్ర పేపర్ ఇప్పుడు మన గుంటూరు విజయవాడ మరియు వెస్ట్ గోదావరి జిల్లాల నందు బ్యూరో ఇన్ చార్జీలు స్టాఫ్ రిపోర్టర్లు మరియు మండల రిపోర్టర్ కావలెను
స్టేట్ బ్యూరో : 9963361675

సంపుటి 7 | సంచిక 281 | కర్నూలు | శనివారం, 24 ఫిబ్రవరి 2024 | పేజీలు 8 | వెల రూ. 5,00
Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad

## మేడారంలో భక్తుల కిటకిట

- క్యూలన్లో తొక్కిసలాటలో ఇద్దరికి గాయాలు

**ములుగు, ఫిబ్రవరి23(ఆనర్ఎన్ఎ) :**

మేడారం మహాజాతరకు భక్తులు లక్షలాదిగా తరలివచ్చి తనివితీరా మొక్కులు చెల్లించుకొని తన్మయత్వం పొందుతున్నారు. కాగా, భక్తులు పోటెత్తడంతో మేడారం క్యూలైన్లలో తొక్కిసలాట నెలకొంది. సమ్మక్క భక్తులు-హిజ్రాలు ఘర్షణకు దిగారు. పరస్పరం దాడి చేసుకోవడంతో పదిమందికి తీవ్ర గాయాలయ్యాయి. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. బాధితుల్లో ఇద్దరు చిన్నారులు ఉన్నట్లు తెలిసింది. క్షతగాత్రులను ఆంబులెన్స్‌లో దవాఖానకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# దేశచరిత్రలో తొలిసారి 31లక్షల మందికి ఇళ్ల పట్టాలు

- ఇళ్ల స్థలాలపై పూర్తిస్థాయి హక్కులు కల్పిస్తూ డీడ్స్
- రాష్ట్రంలో పేదలకు న్యాయం జరిగేలా చర్యలు
- విద్య,వైద్యరంగంలో కీలక నిర్ణయాలు అమలు
- ప్రకాశం జిల్లాలో ఇళ్లపట్టాల పంపిణీలో సిఎం జగన్

లోక్ సభ ఎన్నికలు సమీపిస్తుండటంతో ఏపీ సీఎం జగన్ మరింత దూకుడు పెంచారు. వరుస సభలు, సమావేశాలతో హోరెత్తిస్తూ ప్రజలను ఆకట్టుకుంటున్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ సామాన్యులకు మరింత చేరువ అవుతున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఒంగోలులో పర్యటించి స్థానికులు ఇళ్ల స్థలాలపై సర్వ హక్కులు కల్పిస్తూ పట్టాల పంపిణీ, లబ్ధిదారులకు కన్వేయన్స్ డీడ్లు అందజేశారు. చరిత్రలోనే తొలిసారి పేదలకు ఇంటి స్థలాల రిజిస్టర్డ్ కన్వేయన్స్ డీడ్స్ చేస్తున్నామని.. తద్వారా ఇళ్ల స్థలాలపై లబ్దిదారులకే సర్వహక్కులు కల్పిస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ప్రకాశం



జిల్లా ఒంగోలు ఎన్.అగ్రహారంలో నిర్వహించిన పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీలో ఆయన పాల్గొని ప్రసంగించారు.

- ఒంగోలు,ఫిబ్రవరి23(శ్రీచక్ర) :

2

## మేడారం జాతరపై కేంద్రం వివక్ష



- కుంభమేళా తరహాలో మహాజాతరను గౌరవించాలి
- అక్కడ ఇచ్చినట్లే ఇక్కడా నిధులు ఇవ్వాల్సిందే
- ఉత్తర,దక్షణ రాష్ట్రాల మధ్య వివక్ష సరికాదు
- మేడారంను ప్రధాని మోడీ, అమిత్ షాలు దర్శించాలి
- అమ్మవార్లను తృణీకరించడం వల్లనే కెసిఆర్ ఓడిపోయారు
- 27న కాంగ్రెస్ నేత ప్రియాంక చేతులమీదుగా రెండు గ్యారెంటీలు
- మాది ప్రజాప్రభుత్వం..ప్రజల సమస్యలే ఎజండాగా ముందుకు
- మేడారంలో అమ్మవార్లను దర్శించుకున్న సిఎం రేవంత్

2

## కొల్లు రవీంద్రకు ఓటమి భయం

- నాటకాలడడం నాకు చేతగాదు
- మాజీ మంత్రి పేర్ని నాని ధ్వజం

**మచిలీపట్టణం, ఫిబ్రవరి23(శ్రీచక్ర) :**




కొల్లు రవీంద్రకు ఓటమి భయం పట్టుకుందని.. ఇంగితజ్ఞానం లేకుండా అబద్దాలు చెబుతున్నారంటూ మాజీ మంత్రి పేర్ని నాని ధ్వజమెత్తారు. శుక్రవారం ఆయన మచిలీపట్నంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, పేదలకు మూడు సెంట్ల స్థలం ఇస్తానని మోసం చేశారని, ఐదేళ్లు మంత్రిగా ఉన్న కొల్లు రవీంద్ర ఒక్కరికీ మేలు చేయలేదంటూ దుయ్యబట్టారు. కొల్లు రవీంద్రలా నాటకాలాడటం మాకు రాదు. నవయుగ సంస్థను అడ్డుపెట్టుకుని కోర్టులో అడ్డంకులు సృష్టించింది మీరు కాదా?. 2004లో పోర్టు నిర్మాణం కోసం ప్రయత్నం చేసిన వ్యక్తిని నేను. మోసం చేసే కుటుంబం ఎవరిదో ప్రజలకు తెలుసు. విజయవాడ నుంచి మచిలీపట్నం వచ్చి ప్రెస్ మీట్లు పెట్టడం కాదు. కళ్లుతెరిచి అభివృద్ధిని చూడు ఒకసారి. నీలాంటి స్థాయిలేనివాడితో.. గతిలేనివాడితో నేను చర్చకు రావడమేంటి?. ఏనాడైనా పేదవాడికి మేలు చేశావా?. మీలా దొంగ శంకుస్థాపనలు చేయడం మా వల్ల కాదు. మీ కుటుంబం కోసం నేను మాట్లాడను.. నాకు సభ్యత ఉందని పేర్ని నాని పేర్కొన్నారు. నీకు చేతనైతే పేర్ని కృష్ణమూర్తి లా ఒక్కరోజు బతికి చూపించు. మత్స్యకార గ్రామాలను దగా చేసిన మోసగాడు కొల్లు రవీంద్ర. ఈ డ్రామా కోర్ ఒట్టి మోసగాడు. దళితులపై కపట ప్రేమ చూపిస్తున్నాడు. మా కుటుంబం గురించి వేలెత్తి చూపించే అర్హత నీకు లేదు. మీ తప్పుడు ఆలోచనలు మచిలీపట్నంలో సాగవు. రైతులకు భూ హక్కు కల్పించడానికి యజ్ఞం చేస్తున్న రెవెన్యూ సిబ్బందికి సీఎం జగన్ అండగా ఉంటారు. ఉడత ఊపులకు చింతకాయలు రాలవని అంటూ పేర్ని నాని నిప్పులు చెరిగారు.

## యువతను మద్యానికి బానిసలంటారా?



- రాహుల్ వ్యాఖ్యలపై మండిపడ్డ ప్రధాని మోడీ

**వారణాసి,ఫిబ్రవరి23(ఆర్ఎన్ఎ):**

వారణాసిలో యువత మద్యం తాగి రోడ్డు మీద పడి ఉన్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీవ్రంగా మండిపడ్డారు. ప్రధాని మోదీ వారణాసి లోక్‌సభ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన ఓ సభలో పాల్గొని మాట్లాడారు. 'వాళ్లు నరేంద్ర మోదీని దశాబ్దాలుగా దూషిస్తున్నారు. కానీ ప్రస్తుతం వాళ్లు తమ అసహనాన్ని ప్రజల మీద చూపిస్తున్నారు. వాళ్లు కనీసం తెలివి లేకుండా ఉత్తరప్రదేశ్ యువతను మద్యం బానిసలు అంటూ నిందిస్తున్నారు. వారణాసి యువతపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నా' అని ప్రధాని మోదీ అన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ యాత్ర ఉత్తరప్రదేశ్‌లో కొనసాగుతున్న సమయంలో వారణాసిలో యువత మద్యం తాగి రోడ్డు మీద పడి ఉన్నారని వ్యాఖ్యానించారు. రాహుల్ వ్యాఖ్యలను ప్రధాని మోదీ తీవ్రంగా ఖండించారు. 'ప్రస్తుతం ఉత్తర ప్రదేశ్ అభివృద్ధి చెందుతోంది. కాంగ్రెస్ కుటుంబానికి చెందిన యువరాజు(రాహుల్ గాంధీ) యూపీ యువతను మద్యం బానిసలు అన్నారు. ఇదేం భాష. ఇండియా కూటమి యూపీ యువతను అవమానించిన తీరును ఎవరూ మర్చిపోరు. వారసత్వంగా వచ్చి ఆ వ్యక్తి(రాహుల్ గాంధీ) దేశంలోని సామాన్య ప్రజలకు ప్రమాదకారి. తెలివిలేనివారు మాత్రమే నా వారణాసి యువతను మద్యం బానిసలు అని పిలుస్తారు.

## కమ్యూనిటీ కిచెన్‌ల ఏర్పాటుపై ఆదేశాలివ్వలేం

- సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీలండన్, ఫిబ్రవరి23(శ్రీచక్ర) :**

చిన్నారుల్లో పోషకాహారలోపం నివారించేందుకు కమ్యూనిటీ కిచెన్‌ల స్కీమ్‌ను తీసుకురావడంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఎలాంటి ఆదేశాలివ్వలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. పథకాలను సమీక్షించడంపై తమకున్న అధికారాలు పరిమితమని జస్టిస్ బేలా ఎమ్ త్రివేది, పంకజ్ మిట్టల్‌లతో కూడిన ధర్మాసనం తెలిపింది. నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ చట్టం కింద కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికే అమలు చేస్తున్న స్కీమ్‌లకు ప్రత్యామ్నాయంగా మరో స్కీమ్ తీసుకురావాలని తాము ఆదేశించలేమని సుప్రీంకోర్టు తెలిపింది. కాగా, గతంలో కమ్యూనిటీ కిచెన్‌లు ఏర్పాటు చేసి పిల్లల్లోపోషకాహార లోపాన్ని, ఆకలి చావులను నివారించేందుకు అవసరమైన చర్చలు జరపాలని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. ఆకలి, పోషకాహార లోపాన్ని ఎదుర్కోవడానికి కమ్యూనిటీ కిచెన్‌ల స్కీమ్ రూపొందించడానికి రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ సామాజిక కార్యకర్తలు అనున్ ధావన్, ఇషాన్ సింగ్, కునాజన్ సింగ్ ప్రజా పయోజన వ్యాజ్యం(పిల్) దాఖలు చేశారు. ఆకలి, పోషకాహారలోపం కారణంగా రోజూ వందల సంఖ్యలో ఐదేళ్లలోపు పిల్లలు మరణిస్తున్నారని, ఈ పరిస్థితి పౌరులు జీవించే హక్కును ఉల్లంఘిస్తోందని పిటిషన్‌లో పేర్కొన్నారు.

## మేడారంలో మీడియా సెంటర్ ఏర్పాటు

**ములుగు, ఫిబ్రవరి23(శ్రీచక్ర) :**

తెలంగాణ కుంభమేళా మేడారం మహా జాతర ను కవర్ చేసే ప్రింట్ , ఎలెక్ట్రానిక్ మీడియా కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది. మేడారం మహా జాతర విశేషాలను ఎప్పటికప్పుడు బయట ప్రపంచానికి తెలియజేసేందుకు ప్రత్యేకంగా మీడియా సెంటర్ ను ఏర్పాటు చేశారు. సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతర విశిష్టతను, ఆదివాసి గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను ప్రస్ఫుటించే విధంగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులతో పాటు ప్రజలకు మధ్య అనుసంధానంగా సేవలు అందించడం జరుగుతుంది. మహా జాతర విశేషాలను ఎప్పటికప్పుడు తెలియజేసేందుకు ప్రత్యేకంగా మీడియా సెంటర్ ను ఐ.టీ.డీ.ఏ గెస్ట్ హౌస్ ఎదురుగా ఏర్పాటు చేసింది. మీడియా సెంటర్లో వీడియో ఫుటేజ్ ఫోటోలు పంపేందుకు 100 ఎంబిపిఎస్ వేగంతో ఇంటర్నెట్ సౌకర్యాలు కల్పించడం జరిగింది. ప్రభుత్వం చేపడుతున్న వివిధ కార్యక్రమాలు, జాతర ప్రాశస్త్యాన్ని తెలియజేసే విధంగా ఫోటో ప్రదర్శన వివిధ కళా బృందాలు చేసి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. జాతర కవర్ చేసే జర్నలిస్టులకు అవసరమైన భోజన వసతి కంప్యూటర్లు హై స్పీడ్ ఇంటర్నెట్, వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగింది.

# ఉద్యోగ సంఘాలతో ప్రభుత్వ చర్చలు విఫలం

- యధావిధిగా 27న ఉద్యోగుల చలో విజయవాడ
- మార్చిలోగా బకాయిలు చెల్లిస్తామన్న మంత్రి బొత్స

**అమరావతి,ఫిబ్రవరి23(శ్రీచక్ర) :**

బకాయిలు తీర్చాలంటూ ఏపీ ప్రభుత్వ ఉద్యోగులు సమ్మె నోటీసు ఇచ్చిన నేపథ్యంలో ఉద్యోగ సంఘాలతో మంత్రుల బృందం చేపట్టిన చర్చలు మరోసారి విఫలమయ్యాయి. గతంలో సీఎం జగన్ ఇచ్చిన హామీలు సహా ఇంతకు ముందు ఆందోళన సమయంలో మంత్రుల కమిటీ ఇచ్చిన హామీలపై శుక్రవారం ఉద్యోగ సంఘాలతో చర్చించింది. వీటిపై లిఖిత పూర్వక హామీకి ఉద్యోగ సంఘాలు పట్టుబట్టాయి. అలాగే మద్యంతర భృతిపై కూడా ఎటూ తేల్చకపోవడంపై ఉద్యోగ సంఘాలు మండిపడ్డాయి. చర్చల అనంతరం మంత్రి బొత్స మీడియాతో మాట్లాడుతూ.. 'మార్చిలోపు బకాయిలు చెల్లిస్తాం. పిఆర్‌సి ఆలస్యమైతే.. ఐఆర్ కోసం ఆలోచిస్తాం. ఛలో విజయవాడను విరమించుకోమని ఉద్యోగ సంఘాల్ని కోరాం' అని అన్నారు. కాగా, పిఆర్‌సి బకాయిలు, పెండింగ్ డిఎలు చెల్లించాలనే డిమాండ్లపై ఈ నెల 27న ఉద్యోగ సంఘాలు ఛలో విజయవాడకు పిలుపునిచ్చాయి. ఈ నేపథ్యంలో ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో మంత్రి బొత్స చర్చలు జరిపారు. ఎన్నికల సమయం దగ్గరపడుతుండటంతో గతంలో ఇచ్చిన హామీలపై ఏపీ ప్రభుత్వ ఉద్యోగులు ఆందోళన ఉధృతం చేశారు. సీపీఎస్ రద్దు సహా బకాయిలు చెల్లింపు, కొత్త పీఆర్సీ, ఐఆర్ ప్రకటన తదితర డిమాండ్లు నెరవేర్చాలంటూ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతోంది. అందులో భాగంగానే విడదల వారీగా నిరసనలు చేపట్టిన ఉద్యోగ సంఘాలు.. ప్రభుత్వం స్పందించకుంటే మరోసారి ఛలో విజయవాడకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ నెల 27న చలో విజయవాడ కార్యక్రమం నిర్వహించి తీరుతామని తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఎన్నికల ముందు ఉద్యోగులతో ఇబ్బందులు తప్పవని ప్రభుత్వం గ్రహించింది. అందుకే ఉద్యోగ సంఘాలను చర్చలకు అహ్వానించింది. సచివాలయంలో మంత్రుల కమిటీ ఉద్యోగులతో జరిపిన చర్చలు కొలిక్కి రాలేదు. ముఖ్యంగా ఐఆర్ ప్రకటనపై ఉద్యోగులు పట్టుబట్టగా... ప్రభుత్వం మరోసారి దాటవేత ధోరణి అవలంభించడంపై ఉద్యోగ సంఘాలు మండిపడ్డాయి. మంత్రులు బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తో పాటు సీనియర్ అధికారులు చర్చలో పాల్గొన్నారు. అటు ఉద్యోగ సంఘాల నుంచి బండి శ్రీనివాసరావు. బొప్పరాజు వెంకటేశ్వర్లు, సూర్యనారాయణ, వెంకట్రామిరెడ్డి సహా పలువురు ఉద్యోగ సంఘం నేతలు చర్చలో పాల్గొన్నారు. ముఖ్యంగా పీఆర్సీ బకాయిలు, పెండింగ్ డీఏలపైనే ఉద్యోగ సంఘాలతో మంత్రుల కమిటీ చర్చలు మరోసారి విఫలమయ్యాయి. ఎన్నికలు సమయం దగ్గరపడుతుండంతో మధ్యంతర భృతి ప్రకటించాలని ఉద్యోగులు పట్టుబట్టగా...ప్రభుత్వం నుంచి ఎలాంటి సానుకూల స్పందన రాలేదని ఉద్యోగం సంఘం నేత బొప్పరాజు వెంకటేశ్వర్లు మండిపడ్డారు, కొత్త పీఆర్సీ కొలువుదీరడానికి చాలా సమయం పట్టే అవకాశం ఉండటంతో అప్పటిలోగా ఐఆర్ ప్రకటించి ఉద్యోగులకు సర్దుబాటు చేయాలని ఉద్యోగులు కోరారు. గతంలో ఇచ్చిన హామీలనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు ఉద్యోగుల ఉద్యమంతో.. పెండింగ్ బకాయిలు చెల్లించడంతో పాటు, డీఏలు విడుదల చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. వాటిని అమలు చేయాలని ఉద్యోగ సంఘాలు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోక పోవడంతో మరోసారి ఉద్యోగులు ఉద్యమ బాట పట్టారు. ఎన్నికల ముందు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతున్నారు. ప్రభుత్వం దిగిరాకుంటే..ఈనెల 27న చలో విజయవాడ నిర్వహించి తీరుతామని హెచ్చరించారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించకుంటే సమ్మె చేస్తామని హెచ్చరించారు. దీంతో మరోసారి ఉద్యోగ సంఘ నేతలతో ప్రభుత్వం చర్చలు జరిపింది. ఈ చర్చలు సైతం కొలిక్కి రాకపోవడంతో ఉద్యోగులు ఉద్యమ కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు.

# ఢిల్లీ లిక్కర్ కేసు కీలక మలుపు

- కేసులో ఇదితురాలిగా ఎమ్మెల్సీ కవిత
- 26న విచారణకు రావాలని సిబిఐ నోటీసులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి23(శ్రీచక్ర) :**

ఢిల్లీ లిక్కర్ కేసు కీలక మలుపు తిరిగింది. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను నిందితురాలిగా సీబీఐ చేర్చింది. ఈ మేరకు కవితకు సీబీఐ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 26న విచారణకు హాజరుకావాలని నోటీసులు జారీ చేసింది. ఢిల్లీ సీఎం కేజీవ్రాల్‌తో పాటు కవితను కూడా అరెస్ట్ చేసే అవకాశం ఉందని సీబీఐ వర్గాలు అంటున్నాయి. ఇదే కేసుల ఇప్పటికే కవితను మూడుసార్లు సీబీఐ ప్రశ్నించింది. 2022లో ఇదే కేసులో సీబీఐ ప్రశ్నించింది. లిక్కర్ కేసులో నిందితురాలిగా సెక్షన్ 41ఏ కింద నోటీసులు జారీ చేసింది. గతంలో ఇచ్చిన నోటీసులను సవరిస్తూ తాజాగా మరోసారి సీబీఐ నోటీసులిచ్చింది. దర్యాప్తు తర్వాత కవితను నిందితురాలిగా సీబీఐ పేర్కొంది. ఢిల్లీ లిక్కర్ కేసులో కవిత చుట్టూ ఉచ్చు బిగిస్తోంది. న్యాయమూర్తి ముందు కవిత పీఏ అశోక్ కౌశిక్ సంచలన విషయాలు బయటపెట్టినట్లు సమాచారం. లిక్కర్ కేసులో పలువురికి ముడుపులు అందజేసినట్లు జడ్జి ముందు కౌశిక్ స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు తెలిసింది. కవితతో పాటు కౌశిక్‌ని కూడా నిందితుడిగా సీబీఐ పరిగణిస్తోంది. సీబీఐ గతంలో ఇదే కేసుకు సంబంధించి హైదరాబాద్‌లోని కవిత నివాసానికి వచ్చి స్టేట్‌మెంట్ తీసుకున్న విషయం తెలిసిందే. మరోవైపు ఈ కేసుకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కూడా పలుమార్లు కవితను ప్రశ్నించింది. చివరగా గత ఏడా ది జనవరి 16న విచారణకు రావాల్సిందిగా కవితకు ఈడీ నోటీసులు జారీచేసింది. అయితే ఈడీ విచారణకు సంబంధించి సుప్రీంకోర్టులో పిటిషన్ పెండింగ్‌లో ఉన్నందున విచారణకు హాజరుకాలేనంటూ ఆమె లేఖ రాశారు. ఆ తర్వాత ఈడీ నుంచి కవితకు ఏ విధమైన సమాధానం రాలేదు. సుప్రీంలో పిటిషన్‌పై ఈ నెల 28న విచారణ జరగనుంది.

# దేశచరిత్రలో తొలిసారి 31లక్షల మందికి ఇళ్ల పట్టాలు

- ఇళ్ల స్థలాలపై పూర్తిస్థాయి హక్కులు కల్పిస్తూ డీడ్స్
- రాష్ట్రంలో పేదలకు న్యాయం జరిగేలా చర్యలు
- విద్య,వైద్యరంగంలో కీలక నిర్ణయాలు అమలు
- ప్రకాశం జిల్లాలో ఇళ్లపట్టాల పంపిణీలో సిఎం జగన్

**ఒంగోలు,ఫిబ్రవరి23(శ్రీచక్ర) :**

లోక్ సభ ఎన్నికలు సమీపిస్తుండటంతో ఏపీ సీఎం జగన్ మరింత దూకుడు పెంచారు. వరుస సభలు, సమావేశాలతో హోరెత్తిస్తూ ప్రజలను ఆకట్టుకుంటున్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవెరుస్తూ సామాన్యులకు మరింత చేరువ అవుతున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఒంగోలులో పర్యటించి స్థానికులు ఇళ్ల స్థలాలపై సర్వ హక్కులు కల్పిస్తూ పట్టాల పంపిణీ, లబ్దిదారులకు కన్వేయన్స్ డీడ్లు అందజేశారు. చరిత్రలోనే తొలిసారి పేదలకు ఇంటి స్థలాల రిజిస్టర్డ్ కన్వేయన్స్ డీడ్స్ చేస్తున్నామని.. తద్వారా ఇళ్ల స్థలాలపై లబ్దిదారులకే సర్వహక్కులు కల్పిస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ప్రకాశం జిల్లా ఒంగోలు ఎన్.అగ్రహారంలో నిర్వహించిన పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీలో ఆయన పాల్గొని ప్రసంగించారు. అంతకు ముందు ఒంగోలు తాగునీటి ప్రాజెక్టు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి జగన్ మాట్లాడారు. 31 లక్షల పేదలకు ఇళ్ల పట్టాలను పొజిషన్ సర్టిఫికెట్ల రూపేణా, అన్ డివైడెడ్ షేర్ ప్లాట్ల రూపేణా ఇచ్చే కార్యక్రమం జరిగిందని జగన్ అన్నారు. దేశ చరిత్రలో తొలిసారి 31 లక్షల మందికి ఇళ్ల పట్టాలను సైతం రిజిస్ట్రేషన్ చేసి అక్కచెల్లెమ్మల చేతుల్లో పెడుతున్నామని జగన్ పేర్కొన్నారు. రాష్ట్రంలో పేదలందరికీ ఇళ్ల స్థలాలిచ్చే విషయంగానీ, శాశ్వతంగా మేలు చేసి అడుగులు వేసే విషయంలోగానీ, ఇళ్ల నిర్మాణం విషయంలో గానీ గత ప్రభుత్వానికి, మన ప్రభుత్వానికి తేడా ఎంత ఉందో గమనించాలన్నారు. మనం చేసే ప్రతి పనీ 58 నెలల కాలంలో వేసిన ప్రతి అడుగూ పేదల జీవితాలు మారాలి, వారి బతుకులు మారాలి, పేద పిల్లలు ఎదగాలి, భవిష్యత్ లో పేదరికం నుంచి బయటకొచ్చే పరిస్థితి రావాలని ప్రతి అడుగూ పడిందని అన్నారు. పేదలకు ఒక న్యాయం, పెద్దలకు మరో న్యాయం ఉండటానికి వీల్లేదని, పేదలకిచ్చే ఇళ్ల పట్టాలను కూడా రాష్ట్రంలో ఐఏఎస్ అధికారులకు గానీ, ఎమ్మెల్యేలకు ఇచ్చే పట్టాలుగానీ, ఏ నిబంధనలైతే వాళ్లకు పెడతామో అటువంటి నిబంధనలతో ఇళ్ల పట్టాలను అందించాం సీఎం జగన్ వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 17,005 జగనన్న కాలనీ లే అవుట్లు. 60వేల కోట్లతో 22 లక్షల ఇళ్ల నిర్మాణాలు. రాష్ట్రవ్యాప్తంగా 71,811 ఎకరాల్లో ఇళ్ల పట్టాల పంపిణీ జరుగుతోంది. మౌలిక సదుపాయాల కోసం ప్రతీ ఇంటికి లక్ష ఖర్చు చేశాం. అక్కచెల్లెమ్మలను లక్షాధికారులు కాదు.. మిలియనీర్లను చేస్తున్నాం. ప్రాంతాన్ని బట్టి ఇంటి స్థలం విలువ 2.5లక్షల నుంచి 15లక్షల వరకు ఉంటుంది. ఒంగోలులో పేదల ఇళ్ల కోసం 210 కోట్లతో భూమి కొనుగోలు చేశాం. మరో 21 కోట్లతో లేఅవుట్ల అభివృద్ధి చేశాం. ఒంగోలులో తాగునీటి కోసం రూ.334 కోట్లతో పనులకు శంకుస్థాపన చేశాం. జగనన్న టౌన్‌షిప్‌లో మౌలిక వసతుల కోసం రూ.247 కోట్లు ఖర్చు చేశాం' అని తెలిపారు. 58 నెలల మన ప్రయాణంలో ప్రతి అడుగూ కూడా ఒక విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చే విధంగా అడుగులు పడ్డాయని మీ బిడ్డగా సంతోషపడుతున్నా. గ్రామానికి, గ్రామ ప్రజలకు, పట్టణ ప్రజలకు అందించే పౌర సేవల విషయంలో, ఇంటింటికీ తలుపు తట్టి అందించే సేవల విషయంలో విప్లవాత్మక మార్పులు తెచ్చి మనందరి ప్రభుత్వం అడుగులు ముందుకు వేసింది. ఈ విప్లవాలకు మూలం.. పేదలకోన్యాయం, పెద్దవారికో న్యాయం అన్న విధానాన్ని ప్రతి అడుగులోనూ మార్చేసేయాలి అనే తపన, తాపత్రయంతో పడిన అడుగులు అని జగన్ అన్నారు. మొట్ట మొదటి సారిగా పిల్లలు చదువుకుంటున్న చదువుల్లో బైజూస్ కంటెంట్ ను అనుసంధానం చేస్తూ తీసుకొచ్చాం. గవర్నమెంట్ బడుల్లో పిల్లలకు 8 వ తరగతి రాగానే పిల్లల చేతుల్లో ట్యాబ్స్ పెట్టి ప్రయివేటు, కార్పొరేట్ బడులకన్నా ఇంకా గొప్ప స్థాయిలో ట్యాబులచ్చి నడిపిస్తున్నాం. పేద పిల్లలు వెళ్లే గవర్నమెంట్ బడులు మారాయి. 6వ తరగతి నుంచి ప్రతి క్లాసు రూములో డిజిటల్ బోధన. ఐఎఫ్ పీ ప్యానల్స్. పేద పిల్లలు కాన్వెట్ డ్రస్, షూస్, చిక్కటి చిరునవ్వులతో పిల్లలు కనిపిస్తారు. ఇంగ్లీషు మీడియం మొదలు , సీబీఎస్ఈ నుంచి ఈరోజు కార్పొరేట్ బడులు పోటీ పడటానికి కష్టపడేలా ఐబీ దాకా గవర్నమెంట్ బడులను తీసుకుని పోతున్నా అని జగన్ అన్నారు. వైద్య ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాం. పేదలకు కార్పొరేట్ వైద్యం అందిస్తున్నాం. ఆరోగ్యశ్రీ రిధిని రూ.25 లక్షలకు పెంచాం. ఆరోగ్యశ్రీ ప్రొసీజర్లను 3,300కు పెంచాం ఆస్పత్రిలో బిల్లు వెయ్యి దాటితే ఆరోగ్యశ్రీ వర్తింపు చేశాం. రోగులు కోలుకునే వరకు ఆసరాగా ఉంటున్నాం. గత ప్రభుత్వానికి మన ప్రభుత్వానికి తేడా గమనించండి అని సిఎం జగన్ అన్నారు.



# మేడారం జాతరపై కేంద్రం వివక్ష

- కుంభమేళా తరహాలో మహాజాతరను గౌరవించాలి
- అక్కడ ఇచ్చినట్లే ఇక్కడా నిధులు ఇవ్వాల్సిందే
- ఉత్తర,దక్షణ రాష్ట్రాల మధ్య వివక్ష సరికాదు
- మేడారంను ప్రధాని మోడీ, అమిత్ షాలు దర్శించాలి
- అమ్మవార్లను తృణీకరించడం వల్లనే కెసిఆర్ ఓడిపోయారు
- 27న కాంగ్రెస్ నేత ప్రియాంక చేతులమీదుగా రెండు గ్యారెంటీలు
- మాది ప్రజాప్రభుత్వం..ప్రజల సమస్యలే ఎజండాగా ముందుకు
- మేడారంలో అమ్మవార్లను దర్శించుకున్న సిఎం రేవంత్

**ములుగు, ఫిబ్రవరి23(శ్రీచక్ర) :**

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారంటీల్లో మరో రెండింటి అమలుకు ముహూర్తం ఖరారైంది. రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ గ్యారంటీలను 27న సాయంత్రం ప్రారంభించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ పథకాల ప్రారంభోత్సవానికి కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకా గాంధీ హాజరవుతారని చెప్పారు. శుక్రవారం మధ్యాహ్నం ప్రత్యేక హెలికాప్టర్‌లో మేడారం వెళ్లి సమ్మక్క- సారలమ్మలను రేవంత్ దర్శించుకున్నారు. అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని వన దేవతలను కోరుకున్నట్లు వెల్లడించారు. మేడారం మహాజాతరపై కేంద్ర ప్రభుత్వానికి ఎందుకింత వివక్ష అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. మంత్రి సీతక్క కృషితో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర పండుగగా మేడారం జాతరను ప్రకటించారని గుర్తుచేశారు. కుంభమేళాను కేంద్ర ప్రభుత్వం జాతీయ పండుగగా గుర్తించినప్పుడు.. సమ్మక్క-సారలమ్మ జాతరను గుర్తిస్తే తప్పేంటీ అని నిలదీశారు. దక్షిణాది కుంభమేళాకు ప్రాముఖ్యం ఇచ్చినప్పుడు.. మేడారం జాతరను కేంద్రం ఎందుకు విస్మరిస్తుందని ప్రశ్నించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జాతరకు రావాలని కోరారు. మేడారం జాతరలో సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం నాడు పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. సీఎంకు అతిథి మర్యాదలతో సత్కరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ... సమ్మక్కను దర్శనం చేసుకోకపోవడం వల్లే మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మూల్యం చెల్లించుకున్నారని.. బీజేపీకి కూడా అదేగతి పడుతుందని హెచ్చరించారు. ములుగు జిల్లాతో, మంత్రి సీతక్కతో నాకు ప్రత్యేక అనుబంధం ఉంది. ముఖ్యమైన కార్యక్రమాలన్నీ మేం ఇక్కడి నుంచే ప్రారంభించాం. 'హాథ్ సే హాత్ జోడో యాత్ర' ఇక్కడి నుంచే ప్రారంభించా. మేడారం జాతరలో భక్తులకు ఇబ్బందులు రాకుండా రూ.110 కోట్లు మంజూరు చేశాం అని చెప్పారు. మేడారం జాతరపై కేంద్రం వివక్ష చూపడం సరికాదని సిఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. జాతీయ పండుగగా ప్రకటించడం సాధ్యం కాదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చెప్పినట్లుగా పత్రికల్లో చూశాను. కేంద్రం కుంభమేళాను జాతీయ పండుగగా నిర్వహిస్తోంది. వందల కోట్లు విడుదల చేసింది. దక్షిణాది కుంభమేళా మేడారం జాతరకు మాత్రం కేవలం రూ.3 కోట్లు కేటాయించింది. తెలంగాణ ను కేంద్రం నిర్లక్ష్యం చేస్తోందనేందుకు ఈ జాతర పట్ల వ్యవహరిస్తున్న తీరే నిదర్శనం. అయోధ్యలో రాముడిని దర్శించుకోవాలని ప్రధాని మోదీ, అమిత్ షా చెప్పారు. ఆ మాదిరిగానే మేడారం జాతరను వారిద్దరూ వచ్చి దర్శించుకోవాలి. వారిని అధికారిక హోదాలో స్వాగతం పలికే బాధ్యతను నేను, మంత్రివర్గం చూసుకుంటాం అన్నారు. మేడారానికి జాతీయ హోదా ఇవ్వలేమంటూ కిషన్ రెడ్డి ఆదివాసీలను అవమానించొద్దన్నారు. సీఎం కేసీఆర్ మేడారం సందర్శించుకోకపోవడం వల్ల భారీ మూల్యం చెల్లించుకున్నారు. భవిష్యత్తులో మీకూ అదే పరిస్థితి వస్తుందని కిషన్ రెడ్డికి చెబుతున్నానని అన్నారు. కేంద్రం ఉత్తర, దక్షిణ భారతం అంటూ వివక్ష చూపడం మంచిది కాదు. దక్షిణ భారత్‌లోనే కాదు.. ప్రపంచ వ్యాప్తంగా మేడారం జాతరకు గుర్తింపు ఉందన్న విషయం మరువరాదన్నారు. సమ్మక్క, సారలమ్మ నుంచి స్ఫూర్తి పొందాం. తండాలు, గూడేల్లోనూ ప్రజాపాలనకు శ్రీకారం చుట్టాం. ఆదివాసీల పక్షాన పోరాడి వారు నేలకొరిగారు. అందుకే వందల ఏళ్లయినా వారిని దేవుళ్లుగా కొలుస్తున్నారని సిఎం రేవంత్ అన్నారు. గత పదేళ్లుగా పాలకుల నిరంకుశ ధోరణులపై కొట్లాడాం. తద్వారా ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నాం. ప్రజా సమస్యల్ని పరిష్కరించేందుకు మా శాయశక్తులా ప్రయత్నిస్తున్నాం. మాది ప్రజల అజెండా. మా దృష్టికి తీసుకొచ్చిన సమస్యల్నే విధానాలుగా రూపొందించి పరిష్కారం కోసం పనిచేస్తామని రేవంత్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో దోపిడీని కళ్లకు కట్టినట్టు చూపాం. విద్యుత్ విషయంలో గత ప్రభుత్వ తప్పులను ప్రజల ముందు ఉంచాం. కేసీఆర్ అవినీతిపై సీబీఐకి ఇవ్వాలని భాజపా కోరుతోంది. పదేళ్లుగా కేంద్రంలో ఉన్నది భాజపా ప్రభుత్వమే. సీబీఐ, ఈడీ, ఐటీ.. భాజపా చేతుల్లో ఉన్నా కేసీఆర్‌పై ఒక్క కేసూ పెట్టలేదు. కేసీఆర్ ప్రభుత్వ అవినీతిపై విచారణ చేపట్టలేదు. గతంలో కేంద్రానికి ఫిర్యాదు చేసినా విచారణ చేయలేదు. న్యాయ విచారణ నిర్ణయం తీసుకున్న తర్వాత భాజపా సీబీఐ విచారణ కోరుతోంది. త్వరలో విశ్రాంత హైకోర్టు లేదా సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరుపుతాం అని అన్నారు. భాజపా, భారాస మధ్య సమన్వయం, అవగాహన ఉంది. ఏడు సీట్లు కేసీఆర్, 10 సీట్లలో భాజపా ఎన్నికలకు వెళు తున్నాయి. రైతులకు రూ.2లక్షల రుణమాఫీపై త్వరలో శుభవార్త చెబుతాం. మార్చి 2న మరో 6 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తాం. త్వరలో ప్రెస్ అకాడమీ ఛైర్మన్‌ను నియమించి.. జర్నలిస్టుల సమస్యల్ని పరిష్కరిస్తాం అని వెల్లడించారు. ఈనెల 27వ తేదీన మరో రెండు గ్యారంటీలు అమలు చేస్తున్నామని సీఎం రేవంత్ ప్రకటించారు. ఉచిత గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం ఏఐసీసీ అగ్రనేత ప్రియాంక గాంధీ చేతుల మీదుగా ప్రారంభిస్తామని తెలిపారు. సమ్మక్క - సారలమ్మ ఆశీర్వాదంతోనే రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని చెప్పారు. జాతరకు 18 కోట్ల మంది మహిళలు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి వచ్చారని తెలిపారు. సమ్మక్క - సారలమ్మలను నమ్ముకున్న జనం కోసం వారు అప్పటి పాలకులతో కొట్లాడి అమరులయ్యారని అన్నారు. తాము కూడా అమ్మవార్లనే స్ఫూర్తిగా తీసుకొని ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా తమ ఎజెండాతో ముందుకెళ్తామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## ఎన్నికలంటే చంద్రబాబు పారిపోతున్నారు

**ఒంగోలు,ఫిబ్రవరి23(శ్రీచక్ర) :**

మేం ఎన్నికలకు సిద్దం అంటే..చంద్రబాబు పారిపోతున్నారని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. కుప్పంలోనే పోటీచేసే పరిస్థితి లేదని ఆయన సతీమణి భువనేశ్వరి అన్నట్లుగా వార్తలు వచ్చాయన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్క పేదవాడికీ చంద్రబాబు సెంటు స్థలం ఇవ్వలేదని ముఖ్యమంత్రి జగన్ అన్నారు. కానీ, మనం మంచి చేస్తుంటే కోర్టులకు వెళ్లి రాక్షసుల్లా అడ్డుకున్నారు. పేదలకు మంచి జరగకుండా కోర్టులో 1191 కేసులు వేశారు. చంద్రబాబు కుట్రలను అధిగమించి పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తున్నాం. ఇప్పటికీ కూడా ఇళ్ల స్థలాలను అడ్డుకునేందుకు చంద్రబాబు కేసులు వేశారని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి జగన్ ఒంగోలులో 21వేల మంది అక్కా చెల్లెమ్మలకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. అలాగే, ఒంగోలులో మంచి నీటి పథకం కూడా ప్రారంభించారు. రూ.231 కోట్ల విలువ చేసే భూమిని వారికి ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మనం సిద్ధం అంటుంటే చంద్రబాబు సతీమణి సిద్ధంగా లేమంటున్నారు. కుప్పం నుంచే బైబై బాబు అంటున్నారు. చంద్రబాబును సమర్థించే వాళ్లు ఏపీలో లేని వాళ్లు మాత్రమే. చంద్రబాబు మాదిరి నాకు నాన్‌రెసిడెంట్స్ ఆంధ్రాస్ మద్దతు లేదు. మీ ఇంట్లో మంచి జరిగితే మీ బిడ్డకు తోడుగా ఉండండి. దళారులు, బ్రోకర్లను నేను నమ్ముకోలేదు. దేవుడి ఆశీస్సులు, ప్రజలే నా నమ్మకం. పేదలకు మనం మంచి చేస్తుంటే చంద్రబాబులో అసూయ పుట్టుకొస్తోంది. వంద మంది సినిమా విలన్ల దుర్మార్గం కంటే చంద్రబాబు దుర్మార్గమే ఎక్కువ. అమరావతిలో పేదలకు ఇళ్ల స్థలాలిస్తే కులాల మధ్య సమతుల్యం దెబ్బతింటుం దటాడు. ఎస్సీల్లో ఎవరైనా పుట్టాలని కోరుకుంటారా? అని చంద్రబాబు అవమానించాడు.

# ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జ్ఞాపకార్థకంగా విగ్రహ ఏర్పాటు

- రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు,శాసనసభ వ్యవహారాలు, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ మంత్రి వర్యులు బుగ్గన రాజేంద్రనాథ్

**కర్నూలు, ఫిబ్రవరి 23(శ్రీచక్ర):**

బ్రిటిష్ వారితో పోరాడిన తొలి స్వాతంత్ర సమర యోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి గారి జ్ఞాపకార్థంతో విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆవిష్కరించడం రాయలసీమ ప్రాంత ప్రజలందరూ మొత్తం గర్వపడే విషయమని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు,శాసనసభ వ్యవహారాలు, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ మంత్రి వర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ పేర్కొన్నారు. శుక్రవారం ఓర్వకల్లు ఎయిర్పోర్ట్ పరిధిలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహాలను రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు,శాసనసభ వ్యవహారాలు, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ మంత్రి వర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కర్నూలు విమానాశ్రయం పరిధిలో స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, మాజీ ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాల ఏర్పాటుకు ఎంతో ప్రతిష్టాత్మకంగా చర్యలు చేపట్టి పూర్తి చేసిందన్నారు. భారతదేశంలోనే బ్రిటిష్ వారితో పోరాడిన మొట్టమొదటి వ్యక్తి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి గారన్నారు. రాయలసీమ ప్రాంతం ముందే కరువు ప్రాంతం అయినప్పటికీ రైతుల నుండి అధిక పన్ను వసూలు చేస్తున్న బ్రిటిష్ వారితో ఇది అన్యాయమని చెప్పి కొన్ని సంవత్సరాలు పోరాటం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. భారతదేశంలో మొట్టమొదటిసారిగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి గారికి రైతులే ఒక సైన్యం గా ఏర్పాటై బ్రిటిష్ వారితో పోరాటానికి సిద్ధమై బ్రిటిష్ వారి ఖజానాను కూడా దాడి చేయడం జరిగిందన్నారు. చివరికి బ్రిటిష్ వారు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ని నోసం తోటలో ఉరి తీసారన్నారు. గత ప్రభుత్వం కేవలం 1 రన్వే ఎయిర్ స్ట్రిప్ ఏర్పాటు చేసి మధ్యలో వదిలేస్తే మన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏకంగా 80 శాతం పనులు చేపట్టి కమర్షియల్





ఆపరేషన్ పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో కర్నూలు విమానశ్రయానికి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు పెట్టాలనే ఒక నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు, స్వాతంత్రం కోసం పోరాడిన మొట్టమొదటి సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి గారి చరిత్ర దేశమంతటా తెలియాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎంతో గొప్ప ఆలోచన చేసి కేవలం ఆంధ్ర రాష్ట్రమే కాకుండా భారతదేశం అంతట కూడా స్వాతంత్రం కోసం పోరాడిన మొట్టమొదటి సమరయోధుడు అని తెలిసేలా విమానాశ్రయానికి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విమానాశ్రయం పేరు పెట్టడం జరిగింద న్నారు. ఇందుకు సంబంధించిన అనుమతుల కొరకు చట్టసభలో ఆమోదించిన ప్రతిపాదనలను ఇప్పటికే భారత ప్రభుత్వం, పౌర విమానయాన మంత్రిత్వ శాఖకు పంపడం జరిగిందన్నారు. అదే విధంగా ఎయిర్పోర్ట్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహాన్ని కూడా ఆవిష్కరించడం జరిగిందన్నారు, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాయలసీమ ప్రాంతానికి నీతిపారుదల ప్రాజెక్టులను పెద్ద ఎత్తున ఏర్పాటు చేయుటకు సహకరించారని, పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ 11 వేల క్యూసెక్ లు వచ్చే వాటిని 44 వేల క్యూసెక్ లకు పెంచడం జరిగిందన్నారు. హెచ్ ఎన్ ఎస్ ఎస్, జి ఎన్ ఎస్ ఎస్ కెనాల్ లను కూడ పూర్తి చేయుటకు కృషి చేసిన వ్యక్తి జ్ఞాపకార్థంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి గారి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రెండు విగ్రహాలను ఆంధ్రప్రదేశ్ ఎయిర్పోర్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందని, పార్క్, మెయింటెనెన్స్ గ్రీన్ కో ప్రాజెక్ట్ వారు చేస్తున్నారన్నారు. గ్రీన్ కో వారు ప్రపంచంలోనే అతిపెద్ద పంప్ స్టోరేజ్ ప్రాజెక్ట్ నిర్వహిస్తున్నారని, ఒకపక్క సౌర విద్యుత్తు, మరోపక్క వాయు విద్యుత్తు వాటితో పాటు నీటితో విద్యుత్ జనరేట్ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, ఎయిర్ పోర్ట్ డైరెక్టర్ విద్యాసాగర్, గ్రీన్ కో ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసులు, గ్రీన్ కో డెప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎ శ్రీనివాస నాయుడు, ఓర్వకల్లు జడ్పిటిసి రంగనాథ్ గౌడ్, ఓర్వకల్ ఎంపీపీ తిప్పన్న, తదితరులు పాల్గొన్నారు.

## పాముకాటుతో వ్యవసాయ వలస కూలీ మృతి

**పెద్దకడబూరు, ఫిబ్రవరి 23 (శ్రీచక్ర) :**



పెద్దకడుబూరు మండల పరిధిలోని బసలదొడ్డి గ్రామానికి చెందిన కుంబాలి బంగారి (33) అనే వ్యవసాయ వలస కూలీ పాముకాటుకు గురై శుక్రవారం మృతి చెందారు. మృతుడు భార్యా పిల్లలతో పొట్ట కూటి కోసం గత కొన్ని రోజుల క్రితం గుంటూరుకు మిరప పంట తీయ్యడానికి వలస వెళ్లారు. గత ఐదు రోజుల క్రితం పొలంలో పనిచేస్తుండగా పాముకాటుకు గురయ్యాడు. సహచర కూలీలు బంగారికి గుంటూరు లో ప్రథమ చికిత్స చేయించి సొంత ఊరికి పంపారు. బసలదొడ్డికి చేరుకున్న బంగారికి కాళ్లు వాపు ఎక్కి, ముక్కులో నుంచి రక్తం రావడంతో హుటా హుటిన కర్నూలు ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ విష ప్రభావంతో కోలుకోలేక మృతి చెందాడు. మృతునికి ఇద్దరు ఆడపిల్లలు, ఒక కుమారుడు ఉన్నారు. ఉపాధి కోసం గుంటూరుకు వలస వెళ్లిన బంగారి పాముకాటుకు గురై మృతి చెందడంతో బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు.

## పోలింగ్ రోజు సైకిల్ గుర్తు, నేనే కనిపించాలి

- టి.జి వెంకటేష్ మైనారిటీ షాదీఖానా నుండి ప్రారంభమైన టి.జి భరత్ సైకిల్ యాత్ర



**కర్నూలు, ఫిబ్రవరి 23(శ్రీచక్ర):**

రానున్న ఎన్నికల్లో పోలింగ్ రోజు ప్రజలకు సైకిల్ గుర్తు, తాను మాత్రమే కనిపించాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. శుక్రవారం నగరంలో ఆయన రెండవ విడత సైకిల్ యాత్ర చేపట్టారు. ఉస్మానియా కాలేజీ సమీపంలోని టి.జి వెంకటేష్ మైనారిటీ షాదీఖానా వద్ద నుండి యాత్ర ప్రారంభించి గుమ్మజ్‌లో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కర్నూల్లో తాను చేపట్టిన సైకిల్ యాత్రకు ప్రజల నుండి విశేష స్పందన వస్తోందన్నారు. కర్నూల్లో ఎన్నో సమస్యలున్నాయన్నారు. త్రాగునీరు, డ్రైనేజీలు, రోడ్లు, విద్యుత్ స్థంబాలు, విద్యుత్ షార్ట్ సర్క్యూట్, ట్రాఫిక్, నిరుద్యోగం సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. ఈ పదేళ్లలో నగరం ఎంతో వెనుకబడిపోయిందన్నారు. తాను గెలిచాక ఈ సమస్యలన్నీ క్రమ పద్దతిలో పరిష్కరిస్తానని ప్రజలకు భరోసా ఇస్తున్నట్లు చెప్పారు.

**అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందులే..**

ఈ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు సతమతమవుతున్నారని టి.జి భరత్ పేర్కొన్నారు. నిత్యవసర సరుకుల ధరలు తీవ్రంగా పెరిగాయన్నారు. ప్రజల ఆదాయం పెరగాల్సిందిపోయి ఖర్చులు విపరీతంగా పెరిగాయని ఆయన మండిపడ్డారు. ఉద్యోగాలు లేక యువత అయోమయంలో పడ్డారని.. తాను గెలిచాక నిరుద్యోగ సమస్యకు పరిశ్రమలు తెచ్చి పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చారు. ఇటీవలే జాబ్ మేళా నిర్వహించి 400 మంది యువతీయువకులకు ఉద్యోగాలు కల్పించానని చెప్పారు. ఇక చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన మేనిఫెస్టో ప్రజలందరికీ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. దీంతో పాటు కర్నూలులో ఉన్న సమస్యల దృష్ట్యా ప్రజల కోసం తాను కూడా ఒక మేనిఫెస్టో తయారుచేస్తున్నట్లు టి.జి భరత్ తెలిపారు. ప్రజలందరూ ఓటు వేసి గెలిపించాలని యాత్రలో ఆయన ప్రజలను కోరారు. సైకిల్ యాత్ర సాగిందిలా.. టి.జి వెంకటేష్ మైనారిటీ షాదీఖానా వద్ద నుండి ప్రారంభమై కె.ఎం హాస్పిటల్, పీలి మసీద్, గీతా మందిరం, వన్ టౌన్ పోలీస్ స్టేషన్, కాళమ్మ గుడి, కుమ్మరిగేరి నాలుగు రస్తాలు, నిమిషాంబ గుడి, నూర్ అహ్మద్ హోటల్, గడ్డ యూనివర్సల్ స్కూల్, మేడం వారి సత్రం, బేకార్‌కట్ట, పెద్ద పడఖానా, బుధవారపేట బ్రిడ్జి, గుడ్ షప్పర్డ్ చర్చి, కనకదుర్గమ్మ ఆలయం, మహబూబ్ సుబానీ మసీద్, మెరీడియన్ ఫంక్షన్ హాల్, రాజ్ విహార్ బ్రిడ్జి మీదుగా మౌర్య ఇన్ చేరుకుంది.

## ఒక్కసారి తప్పు చేసి ఉంటే క్షమించా మళ్లీ అదే తప్పు చేస్తుంటే ప్రశ్నించా

- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 23 (శ్రీచక్ర):**

ఒకసారి తప్పు చేసి ఉంటే క్షమించి తన భార్యకు కౌన్సిలర్ టికెట్టు ఇచ్చి గెలిపించాము మళ్లీ అదే తప్పు చేస్తుంటే ప్రశ్నించామని రాజమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక 7వ వార్డులో ఎన్నికల ప్రచారం అనంతరం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ 2014లో తమ పార్టీ తరఫున గెలిచిన కౌన్సిలర్ జంబాపురం రామాంజనేయ రెడ్డి ఆ సమయంలో టిడిపి కి మద్దతుగా పనిచేశారని, అనంతరం 2019లో తిరిగి తమను ఆశ్రయించి తిరిగి కౌన్సిలర్ టికెట్ కేటాయించాలని కుటుంబ సమేతంగా కోరారని, దీంతో తాను తిరిగి ఆయన సతీమణి జంబాపురం వెంకటలక్షుమ్మకు టికెట్ ఇచ్చి పార్టీ తరఫున గెలిపించామని, ఆ తర్వాత తిరిగి వారు పార్టీకి దూరంగా వుంటూ తమకు వ్యతిరేకంగా ప్రచారం చేయడం తోనే ప్రశ్నించామని, దానిని తప్పుగా పలు ఛానల్స్ ప్రచారం చేయడం, పత్రికలు రాయడం సరికాదని వివరించారు. అనంతరం ఆయన 7వ వార్డులోని ఎస్. పి. జి. 2 చర్చి లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

## మీకు మంచి చేసిన పార్టీకి ఓటు వేయండి భవిష్యత్తును కాపాడుకోండి

- ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి




**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 23 (శ్రీచక్ర):**

మీరు అన్యాయం వైపు వెళ్లకుండా మీకు మీ కుటుంబానికి మంచి జరిగి ఉంటే న్యాయంగా ఆ పార్టీని గెలిపించుకొని మి భవిష్యత్తును కాపాడుకోండి అని రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి, తనయుడు రాచమల్లు రాఘవేంద్ర రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వార్డులో ఇంటింటికి వెళ్లి ప్రజలను ఫ్యాన్ గుర్తుకు ఓటేసి రానున్న సార్వత్రిక ఎన్నికలలో తిరిగి రాచమల్లు ను ఎమ్మెల్యే గా, ఎంపీగా వైఎస్ అవినాష్ రెడ్డిని, సీఎంగా జగన్ మోహన్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ వార్డులో ప్రజల స్పందన అనూహ్యమన్నారు. తమ పార్టీ హయాంలో జరిగిన సంక్షేమం, తాను నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి, సహాయం, స్థానిక నాయకత్వం ప్రజలతో మమేకమైన తీరు తమను విజయం వైపు నడిపిస్తుందన్నారు. గ్రామ స్వరాజ్యాన్ని స్థాపించిన పార్టీ వైసీపీ నే అన్నారు. ఏ పార్టీ జెండా ప్రజలకు మేలు జరిగితే ప్రజలు వారికే మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఆర్సీపిఏ మెంబర్ కాకర్ల నాగశేషారెడ్డి, నాటక మండలి డైరెక్టర్ బండారు సూర్యనారాయణ, వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైదుకూరు ఎమ్మెల్యే రఘురామి రెడ్డి గెలుపుకు తన వంతు కృషి చేస్తా -ఎమ్మెల్సీ రమేష్ యాదవ్

**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 23 (శ్రీచక్ర) :**



మైదుకూరులో వైసీపీ గెలుపుకు తన శాయశక్తులా కృషి చేస్తానని, మైదుకూరు నియోజకవర్గ అబ్జర్వర్, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ తెలిపారు. ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాను సారం తనను మైదుకూరు నియోజకవర్గ పరిశీలకునిగా (అబ్జర్వర్) వైయస్ఆర్సిపి కేంద్ర కమిటీ గురువారం ప్రకటించడం ఆనందకరమన్నారు. కడప ఎంపీ వై.యస్. అవినాష్ రెడ్డి, వైయస్ఆర్ జిల్లా వైయస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు కె. సురేష్ బాబు, మైదుకూరు శాసనసభ్యులు యస్. రఘురామిరెడ్డి సహకారంతో తనపై ఉంచిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డిని, మళ్ళీ ముఖ్యమంత్రిని చేయడానికి, మైదుకూరు నియోజకవర్గంలో యస్. రఘురామిరెడ్డిని ఎమ్మెల్యే గా అఖండ మెజారిటీ తో గెలిపించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

email: sreechakratelugu@gmail.com
శ్రీచక్ర కడప/ప్రకాశం/రాజమండ్రి

# వైసీపీ ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ రాజధాని ఎక్కడ అంటే చెప్పుకోలేని దౌర్భాగ్యంలో రాష్ట్ర ప్రజలు

- మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి



**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 23 (శ్రీచక్ర):**

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజధాని ఎక్కడ అంటే రాష్ట్ర ప్రజలు చెప్పుకోలేని దౌర్భాగ్య స్థితిలో ఉన్నారని 71వరోజు బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి అన్నారు. శుక్రవారం కొత్తపల్లె పంచాయితీలో ప్రకాష్ నగర్ నందు తెలుగుదేశంపార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ముందస్తు మానిపెస్టోను ఇంటింటా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, నాయకులు నంద్యాల కొండారెడ్డి, తెదేపా కడప పార్లమెంట్ సెక్రెటరీ సిద్ధారెడ్డి నాగమునిరెడ్డి, యువ నాయకులు బచ్చల వీరప్రతాప్, స్థానిక నాయకులు సయ్యద్ ఖాసీం వివేకానందకాలనీ గంగాధర్ శివ షరీఫ్ పక్కీరయ్య నాయని మురళీకృష్ణ వంశీకృష్ణ అరవశివ ప్రహల్లాద ప్రవీణ్ చంద్ర తుపాకులా రామసుబ్బయ్య అరటిపండ్ల నుర షరీఫ్ మహబూబ్ బాషా గైబుసా ఓబులేసు, రామకృష్ణ, మాజీ కౌన్సిలర్ వద్దిబాలుడు, యర్రన్న, తలారి పుల్లయ్య, పాములేటి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ పేరిట అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

- రాష్ట్ర జాయింట్ సెక్రటరీ కరుణాకర్ యాదవ్



**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 23 (శ్రీచక్ర) :**

హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ పేరిట అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ కరుణాకర్ యాదవ్ తెలిపారు. కొంతమంది ప్రొద్దుటూరు మరియు ఇతరత్రా ప్రాంతాల్లో కొంతమంది హ్యూమన్ రైట్స్ పేరుతో (మ సంస్థ సభ్యులు కాదని, తమ సంస్థ కు సంబంధం లేదు) అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని తమ దృష్టికి వస్తున్నాయని వివరించారు. మానవ హక్కులు కాలరాస్తున్న వారిపై న్యాయస్థానాల ద్వారా బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని,బాధితులకు అండగా నిలవాల్సి ఉందని ఆయన తెలిపారు. తమ సంస్థ వారు బాధితులకు న్యాయం చేసిన వారి నుండి ఎటువంటి రుసుము చార్జీలు, పీజులు తీసుకోరని పూర్తిగా బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని ఆయన తెలిపారు. నకిలీ సంస్థలను,నకిలీ వ్యక్తులపై ప్రత్యేక నిఘా పెంచి వారిని గుర్తించి అటువంటి వారిపై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# వైసీపీ నాయకులు ఓట్లు కోసం వస్తే, అభివృద్ధి ఎక్కడ అని నిలదీయండి

- ఎమ్మెల్యే వీరాంజనేయ స్వామి



**కొండేపి, ఫిబ్రవరి 23 (శ్రీచక్ర) :**

వైసీపీ నాయకులు ఓట్లు కోసం వస్తే, అభివృద్ధి ఎక్కడ అని నిలదీయం డనీ ఎమ్మెల్యే వీరాంజనేయ స్వామి అన్నారు. ప్రకాశం జిల్లాలో కొండపి నియోజకవర్గం మండలంలో పల్లె పల్లెకు కార్యక్రమంలో వైసీపీ వస్తే అభివృద్ధి ఎక్కడ అని ప్రశ్నించండి ఎటు చూసినా ఇసుక మాఫియా మైనింగ్ మాఫియా భూకబ్జాల మాఫియా చెరువులో మట్టి అమ్ముకోవడం మాఫియా తప్ప అభివృద్ధి అనేది ఎటు చూసిన కనపడటం లేదనీ ఎక్కడ అభివృద్ధి జరిగిందో చెప్పగలరా అని వైసీపీని ప్రశ్నించారు. మా టీడిపి ప్రభుత్వ హయాంలో సింగరాయకొండ గవర్నమెంట్ హాస్పిటల్ ను చేపలు మార్కెట్ టౌన్ లో డివైడ్ ను పాకల లో బీచ్ కు పర్యాటకులు వస్తున్నారు అంటే అది మా ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి మాత్రమే నని 2019 ఎన్నికలకు ప్రచారంలో వైసీపీ నాయకులు ఈ గ్రామంలో పర్యటించి, అభివృద్ధి చేస్తాము ప్రజా సమస్యలు మొత్తం తీరుస్తాము అని అడ్డు ఆదుపులేకుండా హామీలు ఇవ్వడం జరిగిందనీ, ఐదు సంవత్సరాలలో నలుగురు ఇన్చార్జిలను మార్చుకున్నారు తప్ప అభివృద్ధి అనేది శూన్యం అని, ప్రజా సమస్యలను పట్టించుకోకుండా అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారనీ ముఖ్యంగా ఎస్సీ కాలనీల్లో రోడ్ల సమస్య డ్రైనేజీ సమస్య ఉందనీ కమ్యూనిటీ హాల్ ని అభివృద్ధి చేయకుండా, చెరువులో మట్టి కూడా అమ్ముకోవడం ఇన్చార్జి ల దృష్టికి వచ్చినా కూడా పట్టించుకునే పరిస్థితి కూడా లేదనీ పూటకు ఒక ఎమ్మార్వో ని మార్చుకుంటే పోతున్నారని ఎక్కడ కాళీ స్థలం కనపడితే వైఎస్ఆర్సిపి నాయకులు ఆక్రమించుకోవడం తప్ప అభివృద్ధి అనేది లేదు ఇల్లు లేని నిరుపేదలకు జగనన్న కాలనీ ద్వారా ఇల్లు కట్టిస్తాము అని చెప్పి, స్మశానాల దగ్గర ఊరికి చివర్లో అడవిని తలపించే విధంగా ఉన్న జగనన్న కాలనీని చూస్తూ ఉంటే ఈ వైసీపీ ప్రభుత్వం ప్రజల అభివృద్ధి గురించి ఏ విధంగా ఆలోచిస్తుందో అర్థమవుతుందనీ గ్రామలో సమస్యలు మొత్తాన్ని అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లడం జరుగుతుందనీ వచ్చేది మన ప్రభుత్వమే ప్రతి కార్యకర్త నాయకులు 2024 మన రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరేద్దాం అని ఎమ్మెల్యే డోలా బాల వీరాంజనేయ స్వామి పిలుపిచ్చారు.

# మామూళ్ల మత్తులో జోగుతున్న అధికారులు..!

- పత్తాలేని జిల్లా తూనికలు, కొలతలు, సివిల్ సప్లయ్ అధికారులు
- గ్యాస్ సిలిండర్ల అమ్మకంలో మోసం
- సబ్సిడీ సిలిండర్లు హెూటళ్లలో దర్శనం
- పట్టించుకోని అధికారులు

**ప్రొద్దుటూరు,ఫిబ్రవరి 23 (శ్రీచక్ర) :**

ప్రొద్దుటూరు పట్టణంలో గ్యాస్ అక్రమాలు యథేచ్ఛగా జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు.ఈ సమస్య నిత్యకృత్యమైంది. సాధారణంగా గృహ వినియోగదారుల ఒక్కొక సిలిండర్ 14.5 కిలోల బరువు ఉండాలి. అలాగే వాణిజ్య అవసరాల సిలిండర్ 19.5 కిలోల బరువు తగ్గడానికి వీలు లేదు. అయితే సంబంధిత అధికారులు మామూళ్ల మత్తులో ఉండటం వల్లే యథేచ్ఛగా నిబంధనల ఉల్లంఘన, మోసాలు జరుగుతున్నాయని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. అధికారులు నిమ్మకునిరెత్తినట్లు వ్యవహరించడం పలు విమర్శలకు తావిస్తోంది. నిత్యావసర వస్తువైన గ్యాస్, కొలతల్లో ఈ మధ్యకాలంలో వ్యత్యాసం ఉన్నదని వినియోగదారులు బహిరంగంగా తెలియ పరచినా సంబంధిత అధికారుల చర్యలు శూన్యం. విధిగా గ్యాస్ సిలిండర్ వినియోగదారులకు డెలివరీ సమయంలో గ్యాస్ ఏజెన్సీ, గ్యాస్ వాహనం తో పాటు ఎలక్ట్రానిక్ తూకం పరికరం తో సిలిండర్ తూకం చూపి పంపిణీ చేయాల్సి ఉంది.కానీ గ్యాస్ సిలిండర్ పంపిణీ సమయంలో డెలివరీ సిబ్బంది సిలిండర్ తూకం చూపించకపోవడం వల్ల తూకంలో వ్యత్యాసాలు,మోసాలకు ఎక్కువ అవకాశం ఏర్పడుతోంది. ఈ మధ్యకాలంలో ప్రొద్దుటూరు రూరల్ మండల పరిధిలోని ఓ గ్రామంలో తూకం మోసాలు గమనించిన వినియోగదారులు తూకం మోసం గురించి బహిరంగంగా పంపిణీ జరిగిన సిలిండర్లు తుకాలు వేసి మీడియాకు తెలిపారు. ఈ ఘటనపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం సంబంధిత అధికారుల అవినీతికి పరాకాష్టగా చెప్పుకోవచ్చు. ఇదిలా ఉంటె గృహ వినియోగానికి వాడాల్సిన గ్యాస్ సిలిండర్లు ప్రొద్దుటూరు పట్టణంలో బహిరంగం గానే అనేక హెూటళ్లలో వినియోగిస్తున్నారు. సివిల్ సప్లయ్ అధికారులు మామూళ్ల మత్తులో జోగడం వల్లే ఈ పరిస్థితులు తలెత్తుతున్నాయని ప్రజలు బహిరంగ విమర్శిస్తున్నారు. ఈ విషయం పై చాలా కాలంగా అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదు. పలు ధపాలు ప్రజాప్రతినిధులకు వివరించడం జరిగింది అని వినియోగదారులు వాపోతున్నారు. ఈ విధంగా ఒకటి, రెండు సార్లు కాదు ఈ తంతు కొన్ని సంవత్సరాలుగా జరుగుతున్న సంబంధిత అధికారుల్లో ఏ మాత్రం స్పందన లేదని వారు విమర్శిస్తున్నారు. ఒక ఏజెన్సీ కాదు గ్యాస్ పంపిణీ అందరిలో ఈ మోసం నడుస్తోందని వినియోగదారులు పేర్కొంటున్నారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు గ్యాస్ మోసాలపై అక్రమ వినియోగం పై సరియైన చర్యలు తీసుకోవాలని పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.




# నూతన వాలంటీర్ల ఇంటర్వ్యూలు

- మున్సిపల్ కమిషనర్ విజయ సారథి



**చీరాల, ఫిబ్రవరి 23 (శ్రీచక్ర) :**

చీరాల పట్టణం పురపాలక సంఘంలో వాలంటీర్ల ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా చీరాల మున్సిపల్ కమిషనర్ విజయ సారథి మాట్లాడుతూ...చీరాల పురపాలక సంఘంలో శుక్రవారం వాలంటీర్ల ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగిందని అన్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇచ్చినటువంటి నోటిఫికేషన్ ప్రకారం ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ చీరాల పురపాలక సంఘంలో మొత్తం సెంక్షన్ వాలంటరీ పోస్టులు 525 అని అన్నారు.వివిధ కారణాలవల్ల కొన్ని ఖాళీలు రావడం జరిగిందని తెలిపారు.చీరాల పురపాలక పరిధిలో 10 ఖాళీలు ఉన్నాయని అన్నారు.ఆన్లైన్లో 28 మంది అప్లై చేసుకోవడం జరిగిందని అన్నారు. వారిని శుక్రవారం ఇంటర్వ్యూ కి హాజరవ్వాల్సిందిగా కాల్ లెటర్స్ పంపించినాము అని తెలిపారు. ఆప్రకారం శుక్రవారం 17 మంది ఇంటర్వ్యూలకి హాజరవ్వడం జరిగిందన్నారు.వారందరిని కూడా ప్రాధాన్యత క్రమంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా వారందరికి అపాయింట్మెంట్ ఆర్డర్స్ ఇవ్వటం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

# కోటిపల్లిలో ఘనంగా సంత్ గాడ్గేబాబా జయంతి వేడుకలు



**రామచంద్రపురం, ఫిబ్రవరి23 (శ్రీచక్ర) :**

ప్రఖ్యాతసాధువు, సంఘ సంస్కర్త సంచార భిక్షువు కులనిర్మూలన, ఆత్యాత్మిక చైతన్యం వంటి కార్యక్రమాలలో ప్రజలను చైతన్యపరిచిన గొప్ప వ్యక్తిత్వం కలిగిన సంత్ గాడ్గేబాబా 148 జయంతి కార్యక్రమం కోటిపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈమేరకు శుక్రవారం ఆయన జయంతి సందర్భంగా కోటిపల్లి గ్రామంలో మైనార్టీ బీసీ సంఘం కమిటీ సభ్యుడు కొత్తపల్లి దుర్గా ప్రసాద్ రజక ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి సంఘం నాయకులు కానీల వీరభద్రరావు,వెదురు పావులూరి వీర్రాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మహారాష్ట్ర అమరావతి జిల్లాలో పుట్టిన సంత్ గాడ్గేబాబా ముఖ్యంగా రజక కులవృత్తిదారులకు ఆయన చేసిన సేవలు మరపురానివని ఈసందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ బిసీ నాయకులు యాట్ల నాగేశ్వరరావు, పోతాబత్తుల విజయ్ కుమార్, పాలెపు ధర్మారావు, కణితి రాంబాబు, మీసాల సురేష్ కృష్ణ, వి. దుర్గారావు, డి. నాయక్, వై. సూరిబాబు, జి. సుబ్రమణ్యం,వై.పండు , జి. పద్దయ్య,తదితరులు పాల్గొన్నారు.

# రైతు బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుంది

- ఏఐటీయూసి కార్యదర్శి బత్తుల శామ్యూల్




**చీరాల, ఫిబ్రవరి 23 (శ్రీచక్ర) :**

రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు దీక్ష చేస్తుంటే బీజేపీ ప్రభుత్వం రబ్బరు బుల్లెట్లు ప్రయోగించి రైతు ప్రాణాలు పోవడానికి కారకులయ్యారని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్ అన్నారు.శుక్రవారం చీరాల ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో జాతీయ కార్మిక సంఘాలు,రైతు సంఘాల పిలుపు మేరకు దేశవ్యాప్తంగా బ్లాక్ డే నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంలో రైతుల స్థితిగతులు దిగజారిపోతున్నాయని రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని అన్నారు.పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక దేశానికి అన్నం పెట్టే రైతన్నలు అల్లాడిపోతున్నారని అన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం చేసిన రైతు వ్యతిరేక చట్టాలు రద్దు అయ్యేంత వరకు మొక్కవోని దీక్షతో రైతులు పోరాడి చట్టాలు రద్దయ్యేలా చేశారని అన్నారు. ఇప్పుడు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు శాంతియుతంగా దీక్షలు చేస్తుంటే లాఠీ చార్జీలు చేస్తూ,బాష్పవాయువులు ప్రయోగిస్తూ,నీటితో రబ్బరు బుల్లెట్లుతో దాడులు చేయిస్తున్నారని అన్నారు.దీక్షకు వస్తున్న రైతుల 30 ట్రక్కులు ధ్వంసం చేసారని,రహదారులలో రానియ్యకుండా ముళ్ళకంచెలు వేస్తున్నారని దాడులతో రైతుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతియ్యలేరని అన్నారు.ఏ దేశానికైనా రైతు సుభిక్షంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని, 14 నెలల కాలంలో చనిపోయిన750 కుటుంబాలకు ఆర్థిక వసతులు కల్పించాలని,ఆ కాలంలో రైతు సంఘాలు, ప్రజా సంఘాల నాయకులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని అన్నారు.ఇప్పటికైనా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు కల్పించాలని లేదంటే ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టి గద్దె దించుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు అచ్యుతుని బాబురావు,సీపీఐ సీనియర్ నాయకులు మేడ వెంకట్రావు,నియోజకవర్గ కార్యదర్శి చిరుమల ప్రకాష్ బాబు,బీసీ ఫెడరేషన్ నాయకులు ఊటుకూరి వెంకటేశ్వర్లు, ఓరుగంటి రెడ్డి సంఘం నాయకులు బక్కా జయరామిరెడ్డి,ఎరుకల హక్కుల పోరాట సమితి నాయకులు మోహన్ కుమార్ ధర్మ,రైతు సంఘం నాయకుడు రావూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు వాలీబాల్ కిట్ అందజేత



**చింతూరు, ఫిబ్రవరి 23(శ్రీచక్ర) :**

డొంకరాయి పోలీస్ స్టేషన్ పరిధిలో గల చాపరాయి గ్రామ యువతకు డొంకరాయి ఎస్సై శివకుమార్ వాలీబాల్ కిట్ ను శుక్రవారం అందించారు.ఈ సందర్భంగా ఎస్సై శివకుమార్ మాట్లాడుతూ క్రీడల వలన మానసిక ఉల్లాసం తో పాటు యువతలో స్నేహబంధం బలపడుతుందని అన్నారు. క్రీడలతో యువత ఆరోగ్యంగా ఉండడంతో పాటు చెడు అలవాట్లకు దూరంగా ఉంటారని శివకుమార్ అన్నారు.యువత గంజాయి వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ఎస్సై శివకుమార్ హితవు పలికారు.

# రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయడం చేతకాక అమానుష దాడులా?

- ఢిల్లీలో రైతులపై మోడీ ప్రభుత్వం చేస్తున్న దాడులు అప్రజాస్వామికం.
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం విమర్శ.
- పోరాటంలో మృతి చెందిన యువరైతు శుభకరన్ సింగ్ కి ఘన నివాళులర్పించిన సిపిఎం జిల్లా కమిటీ

**భీమవరం, ఫిబ్రవరి 23(శ్రీచక్ర) :**

నాడు మోడీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఢిల్లీ వెళ్తున్న రైతులపై హర్యానా పోలీసులుదుర్మార్గంగా కాల్పులు జరిపి యువరైతు శుబ్ కరణ్ సింగ్ మృతి మోడీ ప్రభుత్వ హత్య అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం దుయ్యబట్టారు. దేశ రాజధాని ఢిల్లీ బోర్డర్ లో పోరాటం చేస్తున్న రైతులపై మోడీ ప్రభుత్వం చేస్తున్న దాడుల్లో మృతి చెందిన యువ రైతు శుభకరన్ సింగ్ కి స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో రైతు చిత్రపటానికి ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మంతెన సీతారాం మాట్లాడుతూ పంజాబ్ హర్యానా బోర్డర్ లో మోడీ గతంలో ఇచ్చిన హామీలు అమలు కోసం పోరాటం చేస్తున్న రైతులపై కేంద్ర ప్రభుత్వం దుర్మార్గంగా పోలీసులతో కాల్పులు జరిపి నీటి ఫిరంగులు ఉపయోగించి రబ్బరు బుల్లెట్లతో అనేకమంది గాయాలపాలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనివల్ల కంటి, చెవి సమస్యలతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రెండు రోజులు క్రితం యువరైతు మృతి చెందడం బాధాకరమన్నారు. రైతుల పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వకుండా కార్పొరేట్లకు మేలు జరిగేలా రైతుల వెన్ను విరుస్తున్నారని మండిపడ్డారు. దేశానికి అన్నం పెట్టే రైతుల సమస్యల కంటే అయోధ్యలో అబుదాబిలో రామాలయం ప్రతిష్టకు మోడీ అధిక ప్రాధాన్యత ఇచ్చారని ఆందోళన వ్యక్తం చేసారు. నాడు రైతులకు క్షమాపణ చెప్పి మద్దతు ధర స్వామినాథన్ కమిటీ సిఫార్సులు అక్రమ కేసులు ఎత్తివేస్తానని ఆహార భద్రతకు చర్యలు చేపడతానని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఆ హామీలను అమలు చేయని కారణంగా రైతులు ఢిల్లీ వెళ్లి అడుగుదామని ప్రయత్నిస్తుంటే దుర్మార్గంగా సరిహద్దుల్లో నిర్బంధాన్ని ప్రయోగించడం అన్యాయమన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం మాట్లాడుతూ శాంతియుతంగా పోరాడుతున్న రైతులపై మోడీ సర్కార్ వ్యవహరించే తీరు బాధాకరమన్నారు. దేశ బోర్డర్లో ఉగ్రవాదులపై దాడులు చేసినట్లు అన్నదాతలపై చెయ్యడం దారుణమన్నారు. పోలీసుల దాడుల్లో అనేకమంది గాయాలు పాలు కావడానికి కారకుడయిన ఘనత మోడిదే అన్నారు. ఇచ్చిన హామీ అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రైతుల కోర్కెలు పరిష్కరించకుంటే రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. రైతుల పోరాటానికి ప్రజలందరూ మద్దతు ఇవ్వాలని, అన్నదాతలకు అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చింతకాయల బాబురావు, జె.ఎన్.వి గోపాలన్, బి.వాసుదేవరావు, బి.కళ్యాణి, కేతా గోపాలన్, కె.పెద్దిరాజు, పి.వి.ప్రతాప్, జిల్లా కమిటీ సభ్యులు జుత్తుగా నరసింహ మూర్తి, కే.రాజా రామ్మోహన్ రాయ్, ఏ.అజయ్ కుమారి, జక్కంశెట్టి సత్యనారాయణ, మామిడిశెట్టి రామాంజనేయులు, ఎం.వైకుంఠరావు, ఎం.త్రిమూర్తులు, కె.క్రాంతిబాబు, జె.శ్రీనివాస్, జల్లి రామ్మోహన్రావు, ధనికొండ శ్రీనివాస్, పి.నరసింహమూర్తి, ఎస్.వెంకటేశ్వరరావు, సుబ్బరాజు, సేశపు ఆశ్రియ్య, కండెల్లి సోమరాజు మరియు తదితరులు పాల్గొన్నారు.







## టిడ్కో ఇళ్ల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోంది

- సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కేతా గోపాలన్




**భీమవరం, ఫిబ్రవరి 23 (శ్రీచక్ర) :**

భీమవరం సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సమావేశం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేతా గోపాలన్ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం మాట్లాడుతూ జగనన్న ఇళ్ళకాలనీలు, టిడ్కో ఇళ్ల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని విమర్శించారు. సంవత్సరాలు గడుస్తున్నా జగనన్న కాలనీల్లో చాలా చోట్ల మౌలిక సౌకర్యాల్కెన త్రాగునీరు, రోడ్లు, డ్రైనేజీలు, వీధిలైట్లు, అంగన్ వాడీకేంద్రాలు, స్కూల్ భవనాలు, కమ్యూనిటీ హాళ్లు, స్మశానాలు లాంటివి కల్పించలేదని సీతారాం విమర్శించారు. చాలా ఇళ్ళు పుణాదుల వద్దనే ఉండిపోయాయని అన్నారు. లబ్ధిదారులు అప్పులపాల్కె ఆవేదనతో ఉన్నారన్నారు. పట్టణాల్లోని టిడ్కో ఇళ్లు పంపిణీ నేటికీ పూర్తిచేయకపోవడం దారునమిని విమర్శించారు. లబ్ధిదారులు అప్పులకు వడ్డీలు చెల్లించలేక ఇళ్ల అద్దెలు కట్టలేక నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. టిడ్కో ఇళ్ళ సముదాయాలవద్ద కూడా మౌళిక సౌకర్యాల కొరత స్పష్టంగా కనిపిస్తోందన్నారు. కొన్ని బిల్డింగులు నీరు కారుతున్నాయన్నారు. కొన్ని చోట్ల శిధిలావస్థకు చేరుతున్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరచి జగనన్న ఇళ్ళ కాలనీలు, టిడ్కో ఇళ్ళ సమస్యలు పరిష్కరించకపోతే పెద్దఎత్తున ఆందోళన చేస్తామని సీతారాం హెచ్చరించారు. జిల్లా కార్యదర్శి బి.బలరాం మాట్లాడుతూ డెల్టాలో పలు ప్రాంతాల్లో సాగునీటి కొరతతో చేలు బీటలు వారుతున్నాయన్నారు. ఎండలు ముదరడంతో రైతులు ఆందోళనతో ఉన్నారన్నారు. త్రాగునీటికి కూడా ఒక వైపున కాలుష్యం మరో వైపున శివారు ప్రాంతాలకు నీరందక ప్రజలు అవస్తలు పడతున్నారని బలరాం ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో చాలా రోడ్ల పరిస్థితి ఇప్పటికీ అధ్వాన్నంగానే ఉన్నాయని విమర్శించారు. కరెంటు కోతలు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలు చేస్తామని బలరాం హెచ్చరించారు. ఉద్యోగుల, ఉపాధ్యాయుల, నిరుద్యోగుల ఆందోళనలకు సిపిఎం జిల్లా కమిటీ సమావేశం ప్రత్యేక తీర్మానంలో మద్ధతుల తెల్పింది. వారి న్యాయమైన కోర్కెలు నెలల తరబడి తాత్సారం చేయకుండా వెంటనే పరిష్కరించాలని సిపిఎం కోరింది. ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం అని కబుర్లు చెబితే సరిపోదని వారి సమస్యలు పట్టించుకోవాలని కోరింది. ఈ సమావేశంలో జెఎన్‌విగోపాలన్, చింతకాయల బాబూరావు, కౌరు పెద్దిరాజు, బి.వాసుదేవరావు, డి.కళ్యాణి, పివి ప్రతాప్ తదిరులు పాల్గొని మాట్లాడారు.

## హర్యానాలో రైతులపై కాల్పులను ఖండిస్తూ.. పాలకోడేరు మండలం విస్సాకోడేరులో రైతులు నిరసన






**భీమవరం/పాలకోడేరు, ఫిబ్రవరి 23 (శ్రీచక్ర) :**

కేంద్ర బిజెపి ప్రభుత్వం, మోడీ గతంలో రైతులకిచ్చిన హామిలను అమలుచేయాలని ఢిల్లీ సరిహద్దుల్లో శాంతియుతంగా పోరాడుతున్న రైతులపై హర్యానా రాష్టం బిజెపి ప్రభుత్వం కాల్పులు జరిపి శుభ కిరణ్ సింగ్ అనే యువరైతును అకారణంగా చంపడాన్ని, మరో 25 మంది రైతులకు గాయాలవ్వడాన్ని నిరశిస్తు రైతు కార్మిక సంఘాల ఆద్వర్యంలో...పాలకోడేరు మండలం, విస్సాకోడేరులో రాస్తారోకో చేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడిశెట్టి రామాంజనేయులు మాట్లాడుతూ మోడీ బిజెపి ప్రభుత్వం శాంతియుతంగా పోరాడుతున్న రైతులపై కాల్పులు జరపడాన్ని కండించారు. దేశానికి అన్నం పెట్టే రైతులపై చేస్తున్న దాడులు చూస్తుంటే తీవ్రవాదులపై చేస్తున్న దాడుల్లా ఉన్నియని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు, కార్మికులకు మోడీ ఇచ్చిన హామీలు కనీస గిట్టుబాటు ధర చట్టంచేసి రైతు రుణమాఫీ యాలని, కార్మిక చట్టాలను కాపాడాలని శాంతియుతంగా పోరాడుతున్న రైతులు కార్మికులను అనేక రకాలుగా నిర్భందించి దాడులు చేస్తుంటే జైకిసాన్ జై జవాన్ అంటూ ఉరేగే బిజెపి దాని అనుకూల దొంగ దేశభక్తులంతా ఏమైపోయారని విమర్శించారు. మోడీ రామ రాజ్యం అంటే రోడ్లపై మేకులువేసి గోడలు కట్టి అన్నంపెట్టే రైతులను కాల్చి చంపడమా అని ప్రశ్నించారు. తక్షణం రైతు,కార్మిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రైతు ,కార్మిక ప్రజా వ్యతిరేకి మోడీ గద్ధె దిగేవరకు కార్మిక కర్షకులంతా కలసి పోరాడాలన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శేషపు అసిరయ్య, రైతులు కలిదిండి గోపాలరాజు,యిర్రింకి వెంకటేశ్వర్లు, కండిబోయిన రమణ,మారగాని కొండ, శిద్దాబత్తుల యేశోబు,కంది ఆనంద్,అంగర రామకృష్ణ, ఇళ్ళ రాంబాబు, దుండి తిలక్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరం- అతిక్రమిస్తే జైలు జరిమానా!

- చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు



**కాజులూరు, ఫిబ్రవరి23(శ్రీచక్ర) :**

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటివారైనా శిక్షించి వారికి జైలుశిక్ష తోపాటు జరిమానా సైతం విదిస్తారని చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ బి.శ్రీ నివాసరావు అన్నారు. ఈమేరకు శుక్రవారం మండలకేంద్రమైన కాజులూరు లో శ్రీశక్తి భవనం నందు వీఓ ,వీఓఎ లతో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అదేశాల మేరకు జిల్లా స్త్రీ, శిశు అభివృద్ధి సంస్థ,డి ఆర్ డి ఎ సంయుక్తంగా జిల్లాలో గల అన్ని మండలాలల్లో నిర్వహిస్తున్న కార్యక్రమంలో బాగంగా బాల్య వివాహాలు నిర్మూలనా చట్టం, బాల బాలికలు యొక్క హక్కులు చట్టాలపై విస్తృత అవగాహన కల్పించుటలో భాగంగా శుక్రవారం దడాలలక్ష్మి అధ్యక్షతన కబాల్యవివాహాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కోఆర్డినేటర్ బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం చట్ట రీత్యా నేరం అని అలా చేసిన వారికి లక్ష రూపాయలు జరిమానా తోపాటు 2 సంవత్సరాలు జైలు శిక్ష విధించ బడునని తెలిపారు. జి.ఎం ఎస్.నెం.31 ప్రకారం మండల స్థాయి, గ్రామ స్థాయిల్లో బాల్య వివాహనిర్మూలనా అధికారులను నియమించడం జరిగినదనిచెప్పారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు అయితే వారికీ తెలియ జేయాలని లేక 1098 చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నంబర్కి ఫోన్ చేసి చెప్పాలని తెలియ జేయజేసారు. అదేవిధంగా బాల్య వివాహాలు వలన బాలికలు వివిధ రకాల ఆరోగ్య, శారీరక, మానసిక ఇబ్బందులకు గురి అవ్వడం జరుగుతుంది అని తెలియజేయడంతోపాటు , సమాజంలో పిల్లలు లేని తల్లిదండ్రులు పిల్లలను దత్తత తీసుకో వాలి అనుకుంటే స్త్రి శిశు సంక్షేమ శాఖ ద్వారా నిర్వహించ బడుచున్న శిశు గృహ నందు సంప్రదించాలి అని ఈసందర్భంగా తెలిపారు. సమాజంలో బాల బాలికలు ఎదుర్కుంటున్న సమస్యలు గురించి వాటికి గల చట్టాలు గురించి బాలికల విషయంలో సురక్షిత స్పర్శ, అసురక్షితం స్పర్శ గురించి, వేధింపులకు గురిఅయిన బాలిక యొక్క లక్షణాలు ఏవిధంగా ఉంటాయి వారిని ఏ విధంగా గుర్తించాలి అనే విషయాలు కార్యక్రమంలో వివరించారు. ఈ కార్యక్రమంలో డి ఒర్ డి ఎ ఎపిఎం జి. అనిల్ కుమార్ , జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది యస్ చిన్న బాబు , మండల సమాఖ్య ప్రెసిడెంట్, సమాఖ్య సభ్యులు, విఓ లు,విఓఎలు తదితర సిబ్బంది బారీస్తాయిలో పాల్గొన్నారు.

## మేడారంలో హిజ్రాల సందడి

**అమ్మవారికి స్వాగతం పలుకుతూ ముగ్గులు**

**ములుగు :** మేడారం జాతర అంటేనే దేశం నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తారు.. కోరిన కోర్కెలు తీర్చి కొంగు బంగారంగా నిలుస్తున్న వనదేవతల జాతరలో హిజ్రాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు.. సమ్మక్క సారలమ్మల జాతర మొదలవగానే హిజ్రాలు వారి కుటుంబ సమేతంగా మేడారం చేరుకొని వనదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ సమ్మక్క తల్లి నీ ఆవాహన చేసుకుని కుటుంబ సభ్యులతో డప్పు చప్పుళ్ళు నడుమ మట్టితో అమ్మవార్ల గద్దెలను ఏర్పాటు చేసి బంగారం, మద్యం సమర్పించి కోళ్ళను,మేకలను బలి ఇస్తు అమ్మవార్లను పూజిస్తారనీ తెలిపారు. చిలకల గుట్ట నుండి సమ్మక్క రాక సందర్భంగా దారి వెంట రంగు రంగుల ముగ్గులు వేసి అమ్మవార్లకు స్వాగతం పలుకుతారు. సమ్మక్క తల్లి గద్దెలకు చేరుకున్న తర్వాత ఓడి బియ్యం,బంగారం (బెల్లం), కొబ్బరి కాయలు సమర్పింస్తారని ,ఇలా మేడారం జాతరలో వనదేవతలకు పూజలు నిర్వహించడం వల్ల తాము కోరిన కోర్కెలు తీరుతాయని ప్రగాఢంగా విశ్వసిస్తుంటారు.

## ఏపీపీఎస్సీ గ్రూప్ 2 పరీక్షల పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ




**భీమవరం, ఫిబ్రవరి 23,(శ్రీచక్ర) :**

ఏపీపీఎస్సీ గ్రూప్ 2 పరీక్షల నిర్వహణలో తప్పిదాలకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో ఏపీపీఎస్సీ గ్రూప్ 2 పరీక్షల నిర్వహణపై చీప్ సూపరింటెండెంట్స్, ఇన్విజిలేటర్స్, రూట్ ఆఫీసర్స్, లైజాన్ ఆఫీసర్స్, అబ్జర్వ్ లతో సమన్వయ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 25వ తేదీ ఆదివారం జిల్లాలో గ్రూప్ 2 పరీక్షల నిర్వహణకు 37 సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. భీమవరం-21, నరసాపురం-3, తాడేపల్లి గూడెం-13 సెంటర్లును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆబ్జెక్టివ్ విధానంలో ఆఫ్ లైన్ లో నిర్వహించనున్న పరీక్షలకు 14,546 మంది హాజరుకానున్నారని, ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో పరీక్షలను నిర్వహణకు సమన్వయ అధికారిగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ రామ్ సుందర్ రెడ్డి ని నియమించినట్లు తెలిపారు. పరీక్షలు నిర్వహణకు 37 మంది చొప్పున లైజాన్ ఆఫీసర్స్, చీఫ్ సూపరింటెండెంట్స్, జిల్లా అధికారులను 17 మందిని రూట్ ఆఫీసర్లుగా నియమించడం జరిగిందన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, పూర్తిగా తనిఖీ చేసిన మీదటే పరీక్ష కేంద్రాల్లోనికి అనుమతించాలన్నారు. పరీక్షా కేంద్రాల పరిధిలో జిరాక్స్ సెంటర్లను తప్పక మూసివుంచాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాలను సీసీ కెమెరాలు పర్యవేక్షణలో పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపులు ఏర్పాటుచేసి, తగినంత మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓను ఆదేశించారు. గర్భిణీ స్త్రీలకు, దివ్యాంగులకు గ్రౌండ్ ఫ్లోర్ లో ప్రత్యేక రూమును ఏర్పాటు చేసి పరీక్షలను నిర్వహించవలసిందిగా సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడడంతో పాటు, జనరేటర్లు ఏర్పాటుకు పర్యవేక్షించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాలకు వెళ్ళుటకు, తిరిగి గమ్యాలకు చేరుటకు అభ్యర్థులకు అనువుగా ఆర్టీసీ బస్సులు రూట్ మ్యాప్ లు సిద్ధం చేసుకోవాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. అభ్యర్థులు హాల్ టికెట్, ఒరిజినల్ ఫోటో ఐడి తో పాటు నిర్దేశించిన గుర్తింపు కార్డుతో పరీక్ష కేంద్రానికి ఉదయం 9:30 గంటల నుండి 10.15 గంటల లోపు హాజరు కావాలన్నారు. పరీక్ష పూర్తయ్యే వరకు అభ్యర్థులను బయటికి పంపడం జరగదని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రంలోనికి సెల్ ఫోన్లు, ట్యాబ్, ఐప్యాడ్, హ్యాండ్ బ్యాగ్స్ తో పాటు ఏ విధమైన ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించడం జరగదని తెలిపారు. అభ్యర్థి ఓఎంఆర్ షీట్ మీద హాల్ టికెట్ నెంబర్ బబుల్ చేయాల్సి ఉంటుందని వివరాలను పరిశీలించిన మీదటే ఇన్విజిలేటర్ ఓఎంఆర్ షీట్ పై సంతకం చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు భీమవరం కె.శ్రీనివాసులు రాజు, తాడేపల్లిగూడెం కె.చెన్నయ్య, ఏపిపియస్సి సెక్షను అధికారి జె.జయంతి, ఏయస్ వో ఏ.నాగ లక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్.వెంకట రమణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. డి మహేశ్వర రావు, జిల్లా రవాణాశాఖ అధికారి టి.ఉమామహేశ్వర రావు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా.కె మురళీ కృష్ణ, జిల్లా గృహ నిర్మాణ శాఖ ఇఇ బి.వెంకట రమణ, జిల్లా ఆర్డబ్ల్యూయస్ అధికారి ఏ. రామస్వామి, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి జి.గణపతి రావు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కె.శోభారాణి, జిల్లా ఐసిడియస్ అధికారి బి.సుజతా రాణి, జిల్లా ట్రైబల్ అధికారి డి. పుష్పరాణి, డియల్డివో ఏవి. అప్పారావు, జిల్లా కలెక్టరు కార్యాలయం పరిపాలనా అధికారి పిహెచ్ జిఆర్ పాపారావు, తహాశీల్దార్లు, యంపిడివోలు, డిప్యూటీ తహాశీల్దార్లు, ఈవోపియార్డిలు, ప్రైవేటు కళాశాలలు, ఇంజనీరింగు కళాశాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

email: sreechakratelugu@gmail.com
శ్రీచక్ర
నెల్లూరు/వెస్ట్ గోదావరి

# ప్రజా ప్రతినిధులతో ఎమ్మెల్యే సమావేశం




**ఏఎస్‌పేట, ఫిబ్రవరి 23 (శ్రీచక్ర) :**

నేడు ఏఎస్ పేట మండలంలోని వెంకటేశ్వర కళ్యాణ మండపం నందు క్లస్టర్ ఇంచార్జీలు,సర్పంచులుఎంపీటీసీలు మరియు వైఎస్సార్సీపీ నాయకులతో ప్రత్యేక సమావేశానికి హాజరైన ఆత్మకూరు శాసనసభ్యులు మన ప్రియతమ నాయకులు మేకపాటి విక్రమ్ రెడ్డి. ఘన స్వాగతం పలికిన ఏఎస్ పేట మండల వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు. ఈ సందర్భంగా ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికలు అత్యంత కీలకమని ప్రతి ఒక్క క్లస్టర్ ఇంచార్జ మరియు కార్యకర్త జగనన్న సైనికుని వలె పని చేయాలని తిరిగి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకునేందుకు అహర్నిశలు కష్టపడి పని చేయాలని ఆయన తెలిపారు. మీరంతా మా కుటుంబానికి ముఖ్యంగా మా దివంగత సోదరుడు గౌతమ్ అన్నకి విధేయులుగా పనిచేసిన వారిని నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకునే బాధ్యత గౌతమ్ అన్న విధేయులదే అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ పేట మండల వైఎస్ఆర్సిపి నాయకులు అన్ని పంచాయతీల సర్పంచులు ఎంపీటీసీలు క్లస్టర్ ఇన్చార్జీలు మరియు మేకపాటి అభిమానులు పాల్గొన్నారు.

## రజక సంఘం మహిళా నేత కూరపాటి పార్వతి అకాల మరణం



**దెందులూరు, ఫిబ్రవరి 23(శ్రీచక్ర) :**

దెందులూరు మండల రజక జన సంఘం సీనియర్ నాయకురాలు కూరపాటి పార్వతి (86) విజయవాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఈమెకు ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. పెద్ద కుమారుడు కొడుకుకు రెండు రోజుల్లో వివాహం జరగనున్న నేపథ్యంలో పార్వతి మృతి చెందడంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా పలువురు రజక సంఘం నాయకులు ఆమె పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కొవ్వలి రజకజన సంఘం అధ్యక్షుడు గోవాడ చంటి మాట్లాడుతూ పెళ్లికి కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేసుకున్న తరుణంలో పార్వతి మరణించడం, చాలా బాధాకరమని. అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గౌరిపర్తి శివ కొండలరావు మరియు రజక జన సంఘం నాయకులు గోవాడ నాగరాజు, గోవాడ శ్రీరాములు, గుళ్లపూడి రమేష్, సంఘం గౌరవాధ్యక్షులు గుళ్లపూడి వెంకటేశ్వరరావు, గోవాడ నాగాంజనేయులు, గోవాడఅంజి, గోవాడ దుర్గారావు, మృతదేహానికి నివాళు లర్పించారు.

## ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేజ్ రెండు



**జీలుగుమిల్లి, ఫిబ్రవరి 23(శ్రీచక్ర) :**

ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం ,వంకవారి గూడెం ,గ్రామపంచాయతీ పరిధిలో ,జగనన్న సురక్ష ,కార్యక్రమాన్ని ప్రారంభించారు ,ఈ కార్యక్రమానికి, ముఖ్యఅతిథిగా, ఎంపీడీవో, కే .మంగతాయారు, ఎంపీపీ ,కోర్సపోసమ్మ, హాజరయ్యారు, ఎంపీడీవో మాట్లాడుతూ ,జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఎన్నో సంక్షేమ పథకాలు, ప్రవేశపెడుతున్నారని ,ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ,ఆమె అన్నారు, ఎన్నో వ్యాధులు స్పెషలిస్టులచే ఎన్నో టెస్టులు సాంకేతిక పరిజ్ఞానంతో, పెంపొందిస్తున్నామని ఆమె అన్నారు, గుండె సంబంధిత వ్యాధులు, షుగర్ ,బిపి ,వివిధ రకాల,వ్యాధులను పరిష్కరిస్తున్నామని ,ఆమె అన్నారు , వంక వారి గూడెం గ్రామంలో, ప్రతి ఒక్కరు కూడా సద్వినియోగం ,చేసుకోవాలని ఆమె అన్నారు, ఈ జగనన్న సురక్ష పథకాన్ని ద్వారా,నాణ్యమైన వైద్యం అందించడమే ,తమ లక్ష్యమని ఆమె అన్నారు, జగనన్న సురక్ష ద్వారా, వివిధ రకాల ,వైద్య పరీక్షలు ,కంటికి సంబంధించిన ,పరీక్షలు ,గుండెకు సంబంధించిన ,పరీక్షలు నిర్వహిస్తున్నామని, ఆమె అన్నారు ,మందులు పంపిణీ ,చేస్తున్నామని అని అన్నారు, ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని, ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ,ఈ కార్యక్రమానికి, డాక్టర్ లావణ్య, హెల్త్ డిపార్ట్మెంట్, శ్రీనివాస్, సిబ్బంది, చెన్నకేశవ, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది వాలంటీర్స్, సర్పంచ్, సెక్రెటరీ కాజా బాబు పాల్గొన్నారు.

## దెందులూరులో శ్రీ భక్త ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట



**దెందులూరు, ఫిబ్రవరి 23(శ్రీచక్ర) :**

దెందులూరు గ్రామంలో శ్రీ భక్తాంజనేయ స్వామి నూతన ఆలయం భక్తాంజనేయ స్వామి విగ్రహాన్ని వందలాది మంది గ్రామస్తులు రైతుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం జరిగింది. ఆలయ నిర్వాహకులు పగడాల సురేష్ సాయి రామలక్ష్మి గ్రామస్తులు రైతుల సహకారంతో విగ్రహ ప్రతిష్ట తో పాటు హనుమాన్ చాలీసా కార్యక్రమాన్ని ఆలయ ఆవరణలో నిర్వహించారు. స్వామివారిని దెందులూరు నియోజకవర్గం జనసేన నియోజకవర్గం, శ్రీమతి కొఠారు ఆదిశేషు కొఠారు లక్ష్మి దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పరామర్శ



**ఏఎస్‌పేట, ఫిబ్రవరి 23 (శ్రీచక్ర) :**

మండల కేంద్రమైన ఏఎస్ పేట ఆర్యవైశ్య నాయకులు కొల్లా వెంకటేశ్వర్లు తండ్రి కొల్లా సుబ్రహ్మణ్యం ఇటీవల మృతి చెందడంతో నేడు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి. అలాగే స్థానిక ఠాగూర్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ రమణారెడ్డి తండ్రి దశరథరామిరెడ్డి ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను కూడా పరామర్శించడం జరిగింది.

## కాకర్ల ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు వృత్తి నైపుణ్య విద్య శిక్షణ






**ఉదయగిరి/వింజమూరు, ఫిబ్రవరి 23(శ్రీచక్ర) :**

వింజమూరు మండలంలోని ప్రధాన పట్టణంలో కాకర్ల ట్రస్ట్ వ్యవస్థాపకులు, ఉదయగిరి నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ నాయకులు కాకర్ల సురేష్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ సమీపంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ వృత్తి నైపుణ్య విద్య శిక్షణ కేంద్రం నందు మహిళలు తమ స్వయం శక్తితో అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా టైలరింగ్ కోర్సు బ్యూటీషియన్ కోర్సులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వృత్తి విద్య శిక్షణ తరగతులను పూర్తి చేసుకున్న మహిళలకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కాకర్ల ట్రస్ట్ వ్యవస్థాపకులు కాకర్ల సురేష్ చేతుల మీదుగా నైపుణ్య శిక్షణ తరగతులు ప్రశంసా పత్రములు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వృత్తి విద్యా నైపుణ్య శిక్షణ పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరూ స్వయం శక్తితో అంచలంచెలుగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

## కాకర్ల సురేష్‌ను సన్మానించిన వెలుగోటి



**ఉదయగిరి/వింజమూరు, ఫిబ్రవరి 23 (శ్రీచక్ర) :**

వింజమూరులోని స్కిల్ డెవలప్మెంట్ కేంద్ర పరిశీలనకు వచ్చిన కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కాకర్ల సురేష్ ను తన ఇంటికి ఆహ్వానించి శాలువా తో చిరు సన్మానం చేసిన కలిగిరి ఈవో పిఆర్డి,సచివాలయం కార్యదర్శి వెలుగోటి మధు .ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గం లో 8 మండలాల్లో ఏ పేదవాడికైనా కష్టం వచ్చినప్పుడు నేనున్నానంటూ ముందుకు వచ్చి ఆదుకుంటున్న త్యాగశీలి అని కొనియాడారు. నిరంతరం పేదవాని ఆకలి తీరుస్తూ ఏదైనా కష్టం వస్తే నేనున్నానంటూ సాయం చేస్తూ ఆదుకుంటున్న దయా మూర్తి అని ఆయన అన్నారు. ఇలాంటివారు ఎక్కడో కొందరు ఉంటారని ఆ కొందరిలో కాకర్ల ఒకరని ఆయన సేవలను కొనియాడారు.

## కార్యకర్తల ఆశీస్సులే తనకు శ్రీరామరక్ష

- ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని నేనే
- అధిష్టానాన్ని కలిసి శుభవార్తతో మీ ముందుకు వస్తా
- కార్యకర్తలు మనోధర్యం కోల్పోకండి
- మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జ్ బొల్లినేని వెంకట రామారావు



**ఉదయగిరి, ఫిబ్రవరి 23 (శ్రీచక్ర) :**

ఉదయగిరి నియోజకవర్గం లోని ఉదయగిరి మండలంలో ప్రధాన పట్టణం లో ఆల్ కేర్ ఫంక్షన్ హల్ నందు నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ శాసన సభ్యులు నియోజకవర్గ ఇంచార్జ్ బొల్లినేని వెంకట రామారావు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంచల బాబు యాదవ్, నియోజకవర్గ పరిశీలకులు వికాస్ హరికృష్ణ పాల్గొన్నారు. అనంతరం నియోజకవర్గ ఇన్చార్జ్ బొల్లినేని వెంకట రామారావు అధ్యక్షతన నియోజకవర్గ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో బొల్లినేని మాట్లాడుతూ ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని నేనే : అధిష్టానాన్ని కలిసి శుభవార్తతో మీ ముందుకు వస్తా కార్యకర్తలు మనోధర్యం కోల్పోకండి, నిన్న గాకమొన్న వచ్చిన వారికి పార్టీలో సముచితస్థానమా, కార్యకర్తల ఆశీస్సులే తనకు శ్రీరామరక్ష ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా 2024 లో తెలుగుదేశం పార్టీ శాసనసభ అభ్యర్థి గా తన పేరే అధిష్టానం నిర్ణయిస్తుందని, నియోజకవర్గం లొ 2011 అక్టోబర్లో తాను టిడిపి తీర్థం పుచ్చుకున్న అన్నారు. 2012 లో టిడిపి కష్టకాల సమయంలోబై ఎలక్షన్ సందర్భంగా తాను ఓడిపోతానని తెలిసి కూడా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బరిలో నిలబడ్డానన్నారు. తిరిగి 2014 లో భారీ మెజారిటీతో గెలిచాను అన్నారు. 2019 లో ఉదయగిరి నియోజకవర్గంలో ఓడిపోయాను అన్నారు. రెండుసార్లు ఓటమిపాలై ఒక సారీ గెలిచిన తనను ఏనాడు రాష్ట్ర అధ్యక్షులు చంద్రబాబు నాయుడు వ్యతిరేకించలేదన్నారు. తను శాసనసభ్యులుగా ఉన్న హాయంలో మూడు నేషనల్ హైవే రోడ్లు మంజూరు చేయించిన ఘనత తనకే దక్కిందన్నారు. అలాగే కామదేను ప్రాజెక్ట్ దక్కించుకొని ఆ ప్రాంత రైతుల హృదయాల్లో నిలిచాను అన్నారు. 3600 కోట్ల నిధులు తీసుకొచ్చి ఉదయగిరి నియోజక వర్గాన్ని సుందరంగా తీర్చిదిద్దానన్నారు. 2019 లో టికెట్ వద్దని చెప్పినా చంద్రబాబు నన్ను వెన్ను తట్టి ప్రోత్సహించారన్నారు. కరోనా సమయంలో ఉదయగిరి కి రెండు లారీల బియ్యం తరలించి నాయకుల ఆధ్వర్యంలో పంపిణీ చేశామన్నారు. సర్పంచ్, ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికలలో అభ్యర్థులను వెన్ను తట్టి ప్రోత్సహించానన్నారు. కేవలం ఒక్కఉదయగిరిలో మాత్రమే 4936 ఇండ్లు తిరిగి తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను ఆ ప్రాంత ప్రజలకు వివరించి తనను ఆశీర్వదించమని ఆ ప్రాంత ప్రజలను అడిగానన్నారు. అదేవిధంగా ఉదయగిరి నియోజకవర్గ మొత్తం మండలాలలో బాబు షూరిటీ- భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం అమోఘంగా నిర్వహించాను అన్నారు. ఇన్ని కార్యక్రమాలు చేసిన తనను కాదని వేరే వారికి టికెట్ ఇస్తున్నారు అంటే ఇదంతా కేవలం సోషల్ మీడియా ప్రచారం అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తన వెంటే ఉన్నారని, నమ్ముకున్న కార్యకర్తలను వమ్ము చేయనని సభ ముఖంగా తెలిపారు. నిన్నకాక మొన్న పార్టీలోకి వచ్చిన నాయకులు సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం పరిచారు. కార్యకర్తలే తన బలమని ఇకమీదట అన్ని మండలాలలో కార్యకర్తలు గీసిన గీతను దాటనని తెలిపారు. 2012లో నాటిన మొక్కను నేను. అధినేత చంద్రబాబు గీసిన గీతను దాటను అంటూ 8 మండలాల తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులకు కార్యకర్తలకు తెలిపారు. అనంతరం చంచల బాబు యాదవ్ మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో బొల్లినేని వెంకట రామారావు సరైన అభ్యర్థి అని ఆ దిశగా అధిష్టానం ఆలోచిస్తుందని అన్నారు. కష్ట కాలంలో పార్టీని ఆదుకున్న నాయకుడు బొల్లినేని అని అటువంటి వారిని కాదని అధిష్టానం టికెట్ ఫిరాయించదన్నారు. రెండు పర్యాయములు ఓటమిపాలైన నాయకుడు, కష్టకాలంలో పార్టీని ఆదుకున్న నాయకుడు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తల బలం నిండుగా ఉన్న నాయకుల్ని కాదని వేరే వారికి అవకాశం ఇస్తున్నారు అంటే కార్యకర్తలు ఎవరు నమ్మవద్దన్నారు. పార్టీ ఇన్చార్జి కి తెలియకుండా, ఆయన అనుమతి లేకుండా వేరే వారికి టికెట్ ఇచ్చే ఛాన్సే లేదన్నారు. ఈ కార్యక్రమం లొ నియోజకవర్గ పరిశీలకుడు వికాస్ హరికృష్ణ, ఎనిమిది మండలాల కన్వీనర్లు, మాజీ ఎంపీపీ, జడ్పీటీసీలు, బూత్ ఇన్చార్జులు, అధిక సంఖ్యలో ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నడిరోడ్డుపై ఆగిన ఆర్టీసీ బస్సు

**గూడూరు రూరల్, ఫిబ్రవరి 23 (శ్రీచక్ర) :**



గూడూరు నుండి పొదలకూరు వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు కోర్టు సెంటర్ సమీపంలో సివిజి బార్ దగ్గర నడిరోడ్డుపై బస్సు ఆగడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందికి గురయ్యారు బస్సు బ్రేక్ డౌన్ అవడం వల్లే ప్రయాణికులు ఇబ్బంది గురయ్యారు మండుటెండలో గంటకు పైగా ప్రయాణికులు వేచి ఉండగా వేరే వేరే బస్సు వచ్చేవరకు ప్రయాణికులు వేచి ఉండక తప్పలేదు.



## వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధికి అభినందనల వెల్లువ



**గూడూరు, ఫిబ్రవరి 23 (శ్రీచక్ర) :**

గూడూరు వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా మగ్దూమ్ మొహిద్దీన్ ను ఆ పార్టీ అధినేతలు ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక దర్గావీధిలో ఉన్న మైనారిటీ కార్యాలయంలో గూడూరు మైనారిటీ నాయకులు మగ్ధూమ్ మొహిద్దీన్ కు శాలువా కప్పి, బొకేలు అందించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వైసీపీ మైనారిటీ సెల్ పట్టణాధ్యక్షులు షేక్ జహీర్, పార్లమెంటు నియోజకవర్గ నాయకులు జీ. జలీల్ మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుండి పార్టీకు మగ్దూమ్ మొహిద్దీన్ నిస్వార్ధ సేవలందిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మైనారిటీ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆయన మరిన్ని ఉన్నత పదవులను అలంకరించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించినందుకు జగనన్నకు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజద్ భాయ్ కి, నియోజకవర్గ సమన్వయ కర్త మేరిగ మురళీధర్ కి, వైసీపీ మైనారిటీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు జనాబ్ వి. ఖాదర్ బాషాకి మగ్ధూమ్ భాయ్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. మగ్ధూమ్ ను సన్మానించిన వారిలో షేక్ జహీర్, జీ. జలీల్, బాబు, అల్తాఫ్, అర్షద్, యస్థాని, షాకీర్, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## రక్తహీనత తగ్గించడమే లక్ష్యం




**బాలాయపల్లి, ఫిబ్రవరి 23 (శ్రీచక్ర) :**

రక్తహీనత తగ్గించడమే లక్ష్యంగా వైద్య సిబ్బంది పనిచేయాలని జీల్లా టాస్క్ ఫోర్స్ డి పి ఎం ఓ డాక్టర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని గొట్టికాడు గ్రామ సచివాలయం పరిధిలో రక్తహీనత ఉన్న పిల్లలను గర్భవతులను గుర్తించి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గర్భవతులు రక్తహీనత వల్ల కాన్పు సమయంలో అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న గిరిజనుల గర్భవతులను గుర్తించి వారికి రక్తహీనత తగ్గే మాత్రలను పంపిణీ చేయాలని ఆదేశించారు. మనం బాధ్యతగా చేస్తే పేదలు రక్తహీనతతో ఎటువంటి మరణాలు లేకుండా పోతాయని తెలియజేశారు. మండలంలోని అన్ని సచివాలయం వైద్ధ సిబ్బంది బాధ్యతగా పనిచేయాలన్నారు. అనంతరం హెచ్ బి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గణాంక అధికారి నాగేంద్ర కుమార్, డి పి హెచ్ ఎన్ ఓ బేబి రాణి, డిపిఓ ప్రకాష్, స్థానిక ప్రాథమిక ఆరోగ్య శాఖ అధికారిని ప్రమీల సూపర్వైజర్ రాజేశ్వరి, ఎంఎల్ హేచ్ పి భాను, ఏ ఎన్ ఎంలు మునింద్ర, మేరి, మహిత, హెల్త్ అసిస్టెంట్ సుబ్బమ్మ, తపాలా. మేరీ, కె. విజయ లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సీనియర్ నాయకులు వత్తూరు నాగేంద్ర రెడ్డిని కలిసిన నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి (ఆశావహులు) ఎంటెక్ బాబు, మైనార్టీ అధ్యక్షులు గౌస్, మొహిద్దీన్

- **అధిష్టానం అవకాశం ఇస్తే సత్యవేడు నియోజకవర్గం ను అభివృద్ధి పథంలో నడిపిస్తాం**

**బి యన్ కండ్రిగ, ఫిబ్రవరి 23 (శ్రీచక్ర) :**

తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గ పరిధిలో స్పీడ్ పెంచుతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి (ఆశావహులు) ఎంటెక్ బాబు. నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో విస్తృతంగా పర్యటిస్తూ అక్కడ సమస్యలు ను తెలుసుకుంటున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో నే వెస్ట్ వరత్తూరు పంచాయితీ కి చెందిన దివంగత నేత సీనియర్ నాయకులు సుందరరామిరెడ్డి తనయుడు నాగేంద్ర రెడ్డి ని కలిసి ఆయన ఆరోగ్యం పై ఆరా తీశారు. అనంతరం అధిష్టానం ఎమ్మెల్యే గా అవకాశం కల్పిస్తే మీ మద్దతు ఉండాలని కోరుతూ, ఆయన ఆశీసులు తీసుకున్నారు. వీరితో పాటు సత్యవేడు నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షుడు ఎస్కే గౌస్ మొహిద్దీన్ కూడా పాల్గొన్నారు. తదనంతరం వరదయ్యపాలెం మండలంలోని ముస్లింపాలెం లో కాంగ్రెస్ పార్టీ మేనిపెస్టో తో కూడిన కరపత్రాలను పట్టుకుని ప్రచారం చేశారు. ఇందిరమ్మ రాజ్యం తిరిగి రావాలంటే, అటు కేంద్రం లోను, ఇటు రాష్ట్రం లోను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సి ఉందని, నేడు రాష్ట్ర నిరుపేద కుటుంబాలు కడుపునిండా అన్నం తింటూ సంతోషం గా ఉండటానికి ఆ రోజు తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకమే ఉదాహరణకు చెప్పుకోవచ్చని పేర్కొన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీ ని అధికారంలోకి తిరిగి తీసుకురావడానికి ప్రజాధారణ పెరుగుతున్నట్లు ఆయన గుర్తుచేశారు. వై యస్ షర్మిల రాకతో కాంగ్రెస్ పార్టీ జోష్ మీద ఉన్నట్లు, మేమంతా రాజన్న బిడ్డ షర్మిల నాయకత్వంలోనే పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్కే జాను, అన్వర్, మాక్బుల్, బాబు, అక్బర్, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.







## రోటరీ క్లబ్ సేవలను విస్తృతం చేస్తాం

- **రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ శ్యామ్ యాదవ్**
- **రోటరీ సేవలున్నంత వరకు నగదు పురస్కారాల కార్యక్రమం కొనసాగిస్తాం : అసిస్టెంట్ గవర్నర్ శ్యామ్ యాదవ్**

**కోట, ఫిబ్రవరి 23 (శ్రీచక్ర) :**




రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అందించే సేవా కార్యక్రమాలను మరింత విస్తరిస్తామని రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ శ్యామ్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం రోటరీ క్లబ్ అంతర్జాతీయ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తిరుపతి జిల్లా కోట పట్టణంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రూ.70 వేలు విలువైన స్కూల్ డెస్క్ లను%ఎ% అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ శ్యామ్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో శ్యామ్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ సమాజ సేవే పరమావధిగా రోటరీ క్లబ్ పనిచేస్తుందని అన్నారు. ముమ్ముందు రోటరీ క్లబ్ సేవలను మరింత విస్తృతం చేస్తామన్నారు. ఈ విద్యాసంవత్సరం నుండి పదోతరగతి పరీక్షా ఫలితాల్లో మొదటి స్థానంలో నిలిచే కోట పట్టణంలోని జడ్పీ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు ప్రోత్సాహక నగదుతో పాటు, షీల్డును అందజేస్తామని, రోటరీ క్లబ్ సేవలు ఉన్నంత కాలం ఈ ప్రతి ఏడాది ఈ కార్యక్రమాలు కొనసాగుతాయని ప్రకటించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయభాస్కర్ కు 8 స్కూల్ డెస్క్ లను ఆయన అందజేశారు. తమ పాఠశాల 'నాడు-నేడు' కార్యక్రమానికి ఎంపిక కాకపోవడంతో ఏడు, ఎనిమిదో విద్యార్థులు నేలపై కూర్చొని చదువుకుంటున్నారని ఇది గుర్తించి రోటరీ క్లబ్ ద్వారా స్కూల్ డెస్క్ లు అందేలా కృషి చేసిన ప్రెసిడెంట్ జమ్మి ప్రసాద్, సెక్రటరీ షేక్ జలీల్ అహ్మద్ లకు ఆయన ప్రధానోపాధ్యాయులు ధన్యవాదాలు తెలిపారు. రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ శ్యామ్ యాదవ్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు షేక్ మొబీన్ బాష, షేక్. షంషుద్దీన్, తీగల సురేష్ బాబు, నెల్లూరు మోహన్ రెడ్డి, కోకోర్ల మధు యాదవ్, అద్దంకి వంశీ, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఎస్ఐ నాగబాబుని కలిసిన బీజేపీ నాయకులు

- **అలాంటి వారిపై చర్యలు తీసుకుంటాం : ఎస్ఐ నాగబాబు**




**కోట, ఫిబ్రవరి 23 (శ్రీచక్ర) :**

కోట మండలంలోని స్థానిక బీజేపీ నాయకులు శుక్రవారం కోట పోలీస్ స్టేషన్ లో స్థానిక ఎస్ ఐ నాగబాబు ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు . అనంతరం బీజేపీ నాయకులు ఎస్ ఐ నాగబాబు దృష్టికి పలు విషయాలను తీసుకెళ్లినట్లు తెలిపారు. మండలంలో పలు చోట్ల యువకులు రోడ్డుపైనే వాహనాలు పెట్టి మద్యం సేవిస్తున్నారని, వారివల్ల ప్రయాణికుల రాకపోకలకు అంతరాయం కలుగుతుందని తెలుపుతూ ఇలాంటివి పునరావృతం కాకుండా నిఘా ఉంచాలని ఎస్ ఐ నాగబాబు కు బీజేపీ నాయకులు కోరారు. అనంతరం ఎస్ ఐ స్పందించి అలా జరగకుండా చర్యలు తీసుకుంటామని బీజేపీ నాయకులుకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పనబాక కోటేశ్వరరావు, బిజెపి సీనియర్ నాయకులు గిరిధర్ రెడ్డి, పామంజి. కృష్ణయ్య, పాదర్తి కోటారెడ్డి, డాక్టర్ రమేష్ బాబు, తదితర బిజెపి నాయకులు ఉన్నారు.

## మధురెడ్డిని పలకరించిన మాజీ మంత్రి రాజ్య లక్ష్మమ్మ




**బాలాయపల్లి, ఫిబ్రవరి 23 (శ్రీచక్ర) :**

మండలంలోని జంపు గ్రామంలో శుక్రవారం వారం మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మ వెంక టగిరి మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ వెందోటి మధుసూదన్ రెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురి కావడంతో ఆయన ఆరోగ్య యోగక్షేమ సమా చారాలను అడిగితెలుసుకుని ఆత్మీయంగా పలక రించారు. అనంతరం గ్రామంలోని పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

**రామ్ కుమార్ రెడ్డికి అండగా నిలవాలి..**

నాకు ఎలా మీరు అండగా ఉన్నారా అలాగే ఈ దఫా ఎన్నికల్లో నా కుమారుడు నేదురుమల్లి రాంకుమార్ రెడ్డికి అండగా నిలవాలని కోరారు నేదురుమల్లి కుటుంబం బాలాయపల్లి యండా లాభివృద్ధికి ఎప్పటికీ కట్టుబడి ఉంటుందని తెలియజేశారు. ఆమే వెంట మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెందోటి. కార్తీక్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## నేదురుమల్లి రాజ్య లక్ష్మమ్మ ఆత్మీయ పలకరింపు



**బాలాయపల్లి, ఫిబ్రవరి 23 (శ్రీచక్ర) :**

మండలంలోని పల్లిపాడు గ్రామంలో శుక్రవారం వారం మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మ వైఎస్ఆర్సిపి నాయకులను ఆత్మీయంగా పలకరించే కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు బద్వేలు రవీంద్రరెడ్డి, కిషోర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనం తరం గ్రామంలోని మహిళలతో మమేకమై గ్రామం లోని పరిస్థితులను అడిగి తెలుసు కున్నారు. అనంతరం రామ్ కుమార్ రెడ్డికి అండగా నిలవాలని కోరారు. తన భర్త నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి , తనకు అండగా ఉన్న పల్లిపాడు గ్రామస్తులు ఈ దఫా ఎన్నికల్లో నా కుమారుడు నేదురుమల్లి రాంకుమార్ రెడ్డికి అండగా నిలవాలని కోరారు ఆమె వెంట మండలపార్టీ అధ్యక్షుడు వెఃదోటి. కార్తీక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగులో పట్టుకోసం జాన్వీ యత్నం




గత కొన్నేళ్లలో టాలీవుడ్ మార్కెట్ కూడా విపరీతంగా పెరిగింది. దీంతో బాలీవుడ్‌లోని స్టార్ హీరోయిన్లు మాత్రమే కాదు.. యంగ్ హీరోయిన్లు సైతం తెలుగులో సినిమాలు చేయడానికి ఆసక్తి చూపిస్తున్నారు. ఏదైనా ఆఫర్ వస్తే కాదనుకుండా ఓకే చెప్పేస్తున్నారు. అలాగే జాన్వీ కపూర్ కూడా ఎన్‌టీఆర్ సరసన నటించనున్న 'దేవర'తో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టనుంది. ఇప్పటికే ఈ మూవీ నుండి తన ఫస్ట్ లుక్ కూడా విడుదల చేశారు మేకర్స్. 'దేవర'లో తను హీరోయిన్‌గా నటిస్తుందని అనౌన్స్‌మెంట్ వచ్చినప్పటి నుండి ప్రతీ ఇంటర్వ్యూలో తనకు ఈ సినిమాకు సంబంధించిన ప్రశ్నలే ఎదురవుతున్నాయి. ఇక తాజాగా పాల్గొన్న ఇంటర్వ్యూలో తెలుగు నేర్చుకోవడంపై జాన్వీ స్పందించింది. దేవర' చిత్రంలో జాన్వీ కపూర్.. తంగమ్ అనే పాత్రలో కనిపించనుంది. పల్లెటూరి పిల్లగా, అచ్చమైన తెలుగమ్మాయిగా జాన్వీ ఫస్ట్ లుక్ అందరినీ ఆకట్టుకుంది. తాజాగా పాల్గొన్న ఒక ఇంటర్వ్యూలో ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని విశేషాలను పంచుకుంది ఈ భామ. 'నేనెప్పుడూ తెలుగు నేర్చుకోలేదు. ఆ విషయంలో ఇప్పటికీ సిగ్గుపడుతున్నాను. మామూలుగా వింటుంటే అర్థం చేసుకోగలను. కానీ మాట్లాడలేను. నేను బాధపడే విషయాల్లో అది కూడా ఒకటి. ఇలా నేర్చుకోవాలి అనే ఆలోచన నాలో చాలాకాలంగా లేదు. కానీ దేవర టీమ్ మాత్రం చాలా ఓపికగా నాకు సహాయపడుతున్నారు. వారంతా పెద్ద స్టార్స్‌తో పనిచేస్తున్నా కూడా నా డైలాగుల విషయంలో నాకు సాయం చేయడం కోసం ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు' అని 'దేవర' టీమ్ చేస్తున్న సాయం గురించి చెప్పుకొచ్చింది జాన్వీ కపూర్. ఎన్‌టీఆర్‌తో చేస్తున్న 'దేవర' విడుదల అవ్వకముందే సూర్య, రామ్ చరణ్ లాంటి స్టార్లతో కూడా జాన్వీ నటించనుందని తన తండ్రి బోనీ కపూర్.. ఒక ఇంటర్వ్యూలో ప్రకటించారు. దీంతో ఫ్యాన్స్ అంతా సంతోషం వ్యక్తం చేశారు. ఈ విషయంపై కూడా జాన్వీ స్పందించింది. 'మా నాన్న వెళ్లి ఏదో అనౌన్స్‌మెంట్ ఇచ్చేశారు. ఆయన ఏం చెప్పారో కూడా నాకు సరిగ్గా తెలియదు. నాన్న నాతో గానీ, నిర్మాతలతో గానీ ఏమీ మాట్లాడలేదని నేను కచ్చితంగా చెప్పగలను. అప్పుడప్పుడు కేవలం షూటింగ్స్ మాత్రమే చేసుకుంటూ ఏ అనౌన్స్‌మెంట్, క్లారిటీ లాంటివి లేని ప్రపంచంలోకి వెళ్లిపోతే బాగుంటుంది అనిపిస్తుంది' అని బోనీ కపూర్ ఇచ్చిన ప్రకటన గురించి వ్యాఖ్యలు చేసింది. హిందీలో బ్యాక్ టు బ్యాక్ ఆఫర్లతో దూసుకుపోతున్న సమయంలోనే జాన్వీ కపూర్‌కు టాలీవుడ్ నుండి పిలుపు వచ్చింది. ఎన్‌టీఆర్‌తో చేస్తున్న 'దేవర' విడుదల అయితే తనకు టాలీవుడ్‌లో కూడా గుర్తింపు వస్తుందని ఎదురుచూస్తున్న జాన్వీకి ప్రతీసారి నిరాశే ఎదురవుతోంది. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా వాయిదాల మీద వాయిదాలు వేసుకుంటూ వెళ్తుంది. ఇప్పుడు ఏకంగా ఈ మూవీ రిలీజ్ ఆరు నెలలు పోస్ట్‌పోన్ అయ్యింది. దీంతో ఎన్‌టీఆర్ ఫ్యాన్స్‌తో పాటు జాన్వీ ఫ్యాన్స్ కూడా ఫీల్ అవుతున్నారు. ప్రస్తుతం జాన్వీ చేతిలో మూడు హిందీ చిత్రాలు ఉండగా.. అవన్నీ ఈ ఏడాదిలో విడుదలకు సిద్ధమవుతున్నాయి. వాటితో పాటు 'దేవర' కూడా ఇదే ఏడాదిలో ప్రేక్షకుల ముందుకు రానుంది.

# కథా, కథనంలో బలం లేని సుందరం మాస్టారు చిత్రం

ఏ సినిమా కయినా కథలో బలం ఉండాలి. కథనంలో పట్టు ఉండాలి. అప్పుడు చిన్న సినిమా అయినా ప్రేక్షకులు ఆదరిస్తారు. ప్రముఖ నటుడు రవితేజ నిర్మాణ సంస్థను ప్రారంభించి కొత్తవాళ్ళకి ప్రోత్సాహం ఇస్తూ, చిన్న సినిమాలను తీస్తున్నారు. ఇప్పుడు 'సుందరం మాస్టర్' అనే సినిమాతో కళ్యాణ్ సంతోష్ అనే కొత్త దర్శకుడిని పరిచయం చేశారు. హాస్య నటుడిగా పలు చిత్రాలలో నటించిన హర్ష చెముడు ఈ సినిమాతో కథానాయకుడిగా పరిచయం అయ్యారు. ఈ సినిమాకి శ్రీచరణ్ పాకాల సంగీతం అందించారు, దివ్య శ్రీపాద కథానాయకురాలు. సుందరం (హర్షవర్ధన్) ఒక ప్రభుత్వ కళాశాలలో సోషల్ టీచర్ గా పనిచేస్తూ ఉంటాడు. అతనికి కట్నం మీద ఆశ ఎక్కువ, అందుకని ఎవరు ఎక్కువ కట్నం ఇస్తారా అని పెళ్లి ప్రయత్నాల్లో ఉంటాడు. ఆ ప్రాంత ఎమ్మెల్యే (హర్షవర్ధన్)కి మిరియాలమెట్ట గ్రామం నుండి తమ వూరికి ఒక ఇంగ్లీష్ ఉపాధ్యాయుడిని పంపించమని లేఖ వస్తుంది. మిరియాల మెట్ట అనే గ్రామ ప్రజలు బయట ప్రపంచంతో సంబంధం లేకుండా వుంటారు, ఆ గ్రామంలోకి బయట వాళ్ళకి కూడా ప్రవేశం లేదు. కానీ ఆ గ్రామంలో ఒక విలువైన వస్తువు ఏదో ఉందని, ఆ వస్తువుని కనిపెట్టి ఆ గ్రామాన్ని తన నియోజకవర్గంలో కలిపేయాలని ఎమ్మెల్యే సుందరాన్ని కోరతాడు. దానితో తనకి పేరొస్తుందని, సుందరాన్ని డిఈఓ గా ప్రమోషన్ కూడా ఇస్తానని ఎమ్మెల్యే మాట ఇస్తాడు. ప్రొమోషన్ వస్తే కట్నంగా ఇంకా ఎక్కువ డబ్బు రాబట్టవచ్చు అని సుందరం కూడా ఆ గ్రామానికి వెళ్ళడానికి ఒప్పుకుంటాడు. సుందరం ఇంగ్లీష్ టీచర్ గా మిరియాల మెట్ట గ్రామంలో అడుగుపెడతాడు. కానీ అతనికి ఆశ్చర్యంగొలిపే విషయం ఏంటంటే, అక్కడ ఆ గ్రామస్థులు అందరూ సుందరం మాస్టర్ కన్నా చక్కగా ఇంగ్లీష్ మాట్లాడుతూ వుంటారు. సుందరంకి ఇంగ్లీష్ సరిగ్గా రాదనీ అతనికే ఒక పరీక్ష పెడతారు. ఆ పరీక్షలో ఫెయిలైతే ఉరితీత అని చెప్తారు. మరి ఆ పరీక్షలో సుందరం సఫలం అయ్యాడా, విఫలం అయ్యాడా, ఇంతకీ ఆ వూర్లో వున్నా విలువైన వస్తువు ఏంటి? అది సుందరం కనిపెట్టాడా? అతనికి ప్రమోషన్ వచ్చిందా? ఇంతకీ అతని పెళ్లి సంగతి ఏమైంది? ఇవన్నీ తెలియాలంటే 'సుందరం మాస్టర్' సినిమా చూడాల్సిందే. హర్ష చెముడు కథానాయకుడిగా సినిమా అనగానే వినోదాత్మకంగా ఉంటుందని అనుకొనన్న వారికి తీవ్ర నిరాశ తప్పదు. వినోదాత్మకంగా కానీ, ఇటు ఏదైనా కథాబలం వున్న సినిమాగా కానీ తెరకెక్కించలేదు. అసలు ఈ సినిమా ద్వారా దర్శకుడు ఏమి చెప్పాలనుకున్నాడో కూడా అది చెప్పలేకపోయాడు. కథ సరిగా లేకుండా కేవలం రెండు గంటలకి పైగా ఎదో అక్కడక్కడా కొన్ని హాస్య సన్నివేశాలు పెట్టి సినిమా నడిపిద్దాం అన్న రీతిలో సినిమా సాగింది. నటీనటుల విషయానికి వస్తే హర్ష చెముడు తన పాత్రకి తగిన న్యాయం చేసాడు. అక్కడక్కడా హాస్యం పండించాడు. దివ్య శ్రీపాద కథానాయకురాలిగా బాగుంది, కానీ ఆమెకి పెద్దగా ప్రాధాన్యం లేని పాత్ర ఇచ్చారు. హర్షవర్ధన్ ఎమ్మెల్యేగా, అతని పీఏ గా భద్రం పరవాలేదనిపించారు. ఇక మిగతా నటీనటులందరూ తమ పాత్రల పరిధి మేరకు చేశారు. ఛాయాగ్రహణం పరవాలేదు, సంగీతం బాగుంది. మాటలు ఆలోచనాపరంగా వున్నాయి, కొంచెం వేదాంత ధోరణిలో కూడా వున్నాయి. రవితేజ లాంటి సీనియర్ నటుడు ఈ సినిమా ఎలా నమ్మి నిర్మాతగా ఒప్పుకున్నారో ఆయనకే తెలియాలి.



## దివంగత నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి 30వ వర్ధంతి





**కోట, ఫిబ్రవరి 23 (శ్రీచక్ర) :**

కోట మండలంలో స్వర్గీయ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి 30వ వర్ధంతి సందర్భంగా కోట పట్టణంలోని నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి అభిమానులు,పలు పార్టీల నాయకులు,కోట లోని శ్రీనివాసులు రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అభివృద్ధి ధ్యేయంగా ఆయన పేద ప్రజలకు అందించిన సేవలు ఎప్పటికీ మరువలేమని కోట మండలంలోని చుట్టుపక్కల గ్రామాలకు ఆయన అందించిన అభివృద్ధి పనులు ఎప్పటికీ గుర్తుండిపోతాయని తెలిపారు. నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి అభిమానులు వర్ధంతి సందర్భంగా పలువురికి అన్నం పొట్లాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో గునుపూడి.నందా, తదితరులు పాల్గొన్నారు.

## వేమరెడ్డి ప్రభాకర్‌రెడ్డినీ మర్యాదపూర్వకంగా కలిసిన వేనాటి సతీష్ రెడ్డి టిడిపి నాయకులు





**సూళ్లూరుపేట ప్రతినిధి, ఫిబ్రవరి 23 (శ్రీచక్ర) :**

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం టిడిపి తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్ రెడ్డి, ఉపాధ్యక్షులు అలవల శ్రీనివాసరెడ్డి, సులూరుపేట నియోజకవర్గ ముఖ్య నాయకులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందించి సాలవాలతో ఘనంగా సత్కరించారు, అనంతరం వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పార్టీ నాయకులతో దీర్ఘంగా చర్చించారు వివిధ అంశాలపై మాట్లాడారు ఈ కార్యక్రమానికి రమణయ్య, మల్లికార్జున్, జీవ, మణికంఠ, ప్రసాద్ రెడ్డి, రమేష్ రెడ్డి ,మహిళా నాయకురాలు విజయలక్ష్మి, మంజులమ్మ, ప్రమీలమ్మ, ఇతర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ వేగం పుంజుకున్న గేమ్ ఛేంజర్ షూటింగ్

మెగా పవర్ స్టార్ రామ్‌చరణ్ కథానాయకుడిగా కోలీవుడ్ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న తాజా చిత్రం 'గేమ్ ఛేంజర్'. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతున్నది. 'ఆర్ఆర్ఆర్' వంటి బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత రామ్‌చరణ్ నటిస్తున్న ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలేర్పడ్డాయి. ఇక ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం రామోజీ ఫిలిం సిటీలో శరవేగంగా జరుపుకుంటుంది. తాజాగా ఈ సినిమా షూటింగ్ సంబంధించి రామ్‌చరణ్, నవీన్‌చంద్రపై ఓ యాక్షన్ బ్లాక్‌ని చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. ఇక ఈ షెడ్యూల్ మార్చి 2 వరకు జరగనుంది. ఓ సాధారణ యువకుడు అసాధారణ నాయకుడిగా ఎదిగిన వైనాన్ని ఆవిష్కరిస్తూ చక్కటి సామాజిక సందేశంతో దర్శకుడు శంకర్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారని చెబుతున్నారు.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**